# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

10.9.2025
బుధవారం Wednesday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 88

పేజీలు : 12
Pages : 12

వెల రూ. 2.00

Published from : Hyderabad
Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను రేవంత్ రెడ్డి సోమవారం కలిశారు. వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు ప్రభుత్వానికి భారంగా మారాయని వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.



# సాయం చేయండి

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

- వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి
- రుణాల రీస్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలమ్మకు సీఎం రేవంత్ వినతి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు.

మిగతా 2 లో

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

- 452 ఓట్లు పొందిన ఎన్డీయే కూటమి అభ్యర్థి
- ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు
- తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ
- వీల్‌చైర్‌లో వచ్చి ఓటేసిన మాజీప్రధాని దేవేగౌడ

04



# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత



- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం

02

# వేగంగా శాసనమండలి పనులు

పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు



02



## గచ్చిబౌలిలో 600 గజాల

# కబ్జా స్థలం స్వాధీనం

**హైడ్రా ఆపరేషన్‌లో పార్క్ స్థలానికి రక్షణ**

04

గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కాపాడినట్లు హైడ్రా ప్రకటించింది. ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది.

# ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

- ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఏసీబీ
- గవర్నర్ అనుమతి కోరే అవకాశం

02



02



# మావోయిస్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి

తిరుపతి అలియాస్ దేవ్‌జీ స్వస్థలం కోరుట్ల

## ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు

ఇస్రో ఛైర్మన్ వీ నారాయణన్ వెల్లడి

02



## కేసీఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

- అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



03



03

## హవాలా మార్గంలో నైజీరియాకు డబ్బు

ఈగిల్ దాడుల్లో 3కోట్ల పైచిలుకు డబ్బు స్వాధీనం

## రూ.10 లక్షల లంచం డిమాండ్

- రూ.4 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన నర్సింగి మహిళా టీపీవో



02

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
2 కరీంనగర్ బుధవారం 10 సెప్టెంబర్ 2025

# గ్రూప్-1 ర్యాంకుల నిలిపివేత

**మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి**

**కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి**

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు ఆదేశం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 9:** గ్రూప్-1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ఆ పరీక్షల ఫలితాలను టీ-జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు- జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ-జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

## కేటీఆర్‌కు హైకోర్టులో ఊరట

**నల్లగొండలో నమోదైన కేసుల కొట్టివేత**

**హైదరాబాద్,సెప్టెంబర్ 9:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. నల్గొండలో వేర్వేరు పోలీస్ స్టేషన్‌లలో నమోదైన మూడు కేసులను కొట్టివేసింది హైకోర్టు. గతేడాది జరిగిన పదోతరగతి పరీక్ష ప్రశ్నాపత్రాల లీక్‌పై కేటీఆర్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుల మేరకు మూడు పోలీస్ స్టేషన్‌లలో కేటీఆర్‌పై వేర్వేరుగా కేసులు నమోదు చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేటీఆర్ తమ పేర్లను ఎలా చెబుతారని కాంగ్రెస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు కేటీఆర్‌పై కేసులను నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులను కొట్టివేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు కేటీఆర్.

## 10 లక్షలు లంచం డిమాండ్

**రూ.4 లక్షలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన నర్సింగి మహిళా టీపీవోజి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 9:** హైదరాబాద్ శివారులోని నర్సింగి మున్సిపాలిటీలో ఓ మహిళా అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మణిహారిక మంగళవారం లంచం స్వీకరిస్తుండగా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఓ బాధితుడికి చెందిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దస్త్రాలపై సంతకం చేసేందుకు మణిహారిక రూ.10 లక్షలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఆమెకు ఇప్పటికే కొంత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు తెలిసింది. మిగిలిన మొత్తంలో భాగంగా రూ.4 లక్షలు మంగళవారం తన కార్యాలయంలో స్వీకరిస్తుండగా, ముందుస్తు సమాచారంతో అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న అధికారులు, మణిహారికను అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఏసీబీ కోర్టులో హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం

**ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఏసీబీ ● గవర్నర్ అనుమతి కోరే అవకాశం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 9:** ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది. ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీ-ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు- ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ-ఆర్, ఐఏఎస్ అర్విండ్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫార్ములా ఈ కార్ ఈ రేస్ నిర్వహణ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు జరిపింది. అయితే ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి విదేశీ కంపెనీకి నగదు బదిలీ అయిందని.. దాదాపు రూ.55 కోట్లు- దుర్వినియోగం జరిగినట్లు- ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీ-ఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కారు కేసులో ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్టు- ఈడీ తెలిపింది.

# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

మొదటి పేజీ తరువాయి



ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు- మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ- వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు- ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు- అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు-, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

## 17న ప్రజాపాలన దినోత్సవం

**ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు**

**హైదరాబాద్,సెప్టెంబర్ 9 :** ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు- చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమ-రవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్÷-పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమీషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్÷-పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు-, షామియానా తదితర ఏర్పాట్లు- చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు- తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదు-పాయాలను ఏర్పాటు- చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు- ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివలింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముషారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.

## వేగంగా శాసనమండలి పునరుద్ధరణ పనులు

**పరిశీలించిన గుత్తా సుఖేందర్,స్పీకర్ గడ్డం ప్రసాద్ రావులు**



**హైదరాబాద్,సెప్టెంబర్ 9:** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ప్రాంగణములోని పాత అసెంబ్లీ పనులు చురుకుగా సాగుతున్నాయి. దీనిని మండలిగా మార్చేందుకు పునరుద్ధరణ పనులు చేపట్టారు. తెలంగాణ శాసన పరిషత్ భవనం (హెరిటేజ్ బిల్డింగ్) పునర్నిర్మాణ పనులను తెలంగాణ శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, పరిషత్ డిప్యూటీ- చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదే సమయంలో హెరిటేజ్ భవనం అయినందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశాలు ఈ భవనంలో నిర్వహించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనులను పరిశీలించడానికి వస్తారని, పనులలో ఎలాంటి జాప్యం చేయకుండా , వేగంగా పూర్తిచేసి శాసన మండలి అధికారులకు అప్పగించాలని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆర్అండ్ బి అధికారులు, అగాఖాన్ సంస్థ ప్రతినిధులతో అసెంబ్లీ స్పీకర్ చాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ఆపరేషన్ సిందూర్‌లో 400 శాస్త్రవేత్తల సేవలు

**ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ వెల్లడి**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 9:** ఆపరేషన్ సిందూర్ సమయంలో 400 మంది శాస్త్రవేత్తలు నిరంతరం పనిచేసినట్లు- భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ వీ నారాయణన్ వెల్లడించారు. ఎర్త్ అబ్జర్వేషన్, కమ్యూనికేషన్ శాటిలైట్ల పనితీరును పరిశీలిస్తూ.. జాతీయ భద్రత అవసరాలకు అనుగుణంగా ఉపగ్రహాల సమాచారాన్ని అందించినట్లు- చెప్పారు. దిల్లీలో జరిగిన ఆల్ ఇండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ కన్వెన్షన్‌లో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో అన్ని ఉపగ్రహాలు నిరంతరం కచ్చితత్వంతో పనిచేశాయన్నారు. అవసరమైన సమాచారాన్ని అందించాయి. 400లకు పైగా శాస్త్రవేత్తలు 247, పూర్తి సమయం పనిచేశారు. భూ పరిశీలన, కమ్యూనికేషన్ కు సంబంధించిన ఉపగ్రహాలన్నీ సంపూర్ణ సేవలందించాయని పేర్కొన్నారు. గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటివరకు 7700 క్షేత్రస్థాయి పరీక్షలు పూర్తిచేశామన్నారు. మరో 2300 పరీక్షలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. జాతీయ భద్రత, సరిహద్దు సంక్షోభం వంటి సమయాల్లో అంతరిక్ష రంగం కీలకంగా వ్యవహరిస్తుందన్న విషయం ఆపరేషన్ సిందూర్ సమయంలో మరోసారి స్పష్టమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో విస్తృతంగా డ్రోన్లు, మందుగుండు సామగ్రి భారీ స్థాయిలో వినియోగించడం, దేశీయంగా అభివృద్ధి చేసిన ఆకాశ్‌తీర్ వంటి రక్షణ వ్యవస్థ సామర్థ్యాలను పరిశీలించడంలోనూ ఇస్రో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ఇందుకు సంబంధించి ఆయా శాఖలతో పనిచేస్తోంది.



## మావోయిస్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి

**తిరుపతి అలియాస్ దేవ్‌జీ స్వస్థలం కోరుట్ల**

**ఖమ్మం, సెప్టెంబర్ 9:** మావోయిస్టు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్’జీని ఆ పార్టీ కేంద్ర కమిటీ- సభ్యులు ఎన్నుకున్నట్లు- సమాచారం. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అధికారిక నియామక లేఖ విడుదల చేసినట్లు- ప్రచారం జరిగినా, ఆ లేఖ వెలుగులోకి రాలేదు. అయితే ఈ నియామక విషయం మంగళవారం ప్రచారంలోకి వచ్చింది. మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు ఇటీవల ఎన్కౌంటర్లో మరణించిన అనంతరం కొద్ది నెలలుగా మావోయిస్టు దళపతి నియామకం జరగలేదు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల అనంతరం, తాజాగా తెలంగాణ దళిత కుటుంబానికి చెందిన తిరుపతి నియామకం వెలుగులోకి వచ్చింది. మావోయిస్టు పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎందరో దళ సభ్యులు కీలక నాయకులుగా పనిచేసిన చరిత్ర ఉంది. తాజాగా మళ్లీ తెలుగువాడికే మావోయిస్టు పార్టీ దళపతిగా అవకాశం లభించడం ప్రత్యేకతను సంతరించుకుంది. మావోయిస్టు పార్టీ నూతన జాతీయ ప్రధాన కార్యదర్శి తిపిరి తిరుపతి అలియాస్ దేవ్’జీ... సంజీవ్, చేతన్, రామన్న, దేవ్’జీ అనే పేర్లతో దళంలో కీలక బాధ్యతలు పోషించారు. అయితే చిరకాలంగా దళంలో దేవ్’జీ అనే పేరే వాడకంలో ఉంది. కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాభ్యాసం సమయంలో ఆర్ఎస్ యూ అధ్యక్షునిగా తిరుపతి పనిచేశారు. అనంతరం 1983లో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ తీసుకున్నారు. 1984లో ఆయనను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్’కు తరలించగా,బెయిల్’పై ఇంటికి వచ్చిన తిరుపతి అడ్వకేట్’ను కలిసి వస్తానని వెళ్లి, మళ్లీ ఇంతవరకు తిరిగి రాలేదు. దళంలోకి వెళ్లిన తర్వాత కుటుంబ సభ్యులు ఆయన్ని కలవాలని ఎంత ప్రయత్నించినా వీలు కాలేదు. అయన కూడా స్వగ్రామానికి రావడానికి, బంధువులకు కలవడానికి ప్రయత్నించలేదు.దళంలో చేరిన తిరుపతి మొదట మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లా కార్యదర్శిగా సంజీవ్ పేరుతో పనిచేశారు. తదుపరి రాష్ట్ర కమిటీ- సభ్యునిగా చేతన్ పేరుతో, అంతరం మిల్ట్రి కమిషన్ సభ్యునిగా రామన్న పేరుతో పనిచేశారు. అనంతరం సెంట్రల్ కమిటీ- సభ్యునిగా, పోలిట్ బ్యూరో మెంబర్గా దేవ్’జీ పేరుతో చిరకాలంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం తాజాగా తిరుపతి అలియాస్ దేవజీని నియమించినట్లు- జోరుగా ప్రచారం జరుగుతున్నది.

## ప్రజావాణికి 311 దరఖాస్తులు



**హైదరాబాద్,సెప్టెంబర్ 9:** ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మంగళవారం 311 దరఖాస్తులు వచ్చాయి. వాటిలో గృహ సంబంధిత దరఖాస్తులు 85, పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 76 దరఖాస్తులు, రెవెన్యూ శాఖ కు సంబంధించి 50 దరఖాస్తు లు వచ్చాయి. ప్రవాసి ప్రజావాణి లో మూడు వినతి పత్రాలు సమర్పించారు. ఇతర శాఖలకు సంబంధించి 97 దరఖాస్తు లు వచ్చాయని ప్రజావాణి అధికారులు తెలిపారు.

# కేసీఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

- అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, సెప్టెంబర్ 9:** కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు- రైట్ అందర్నీ కలుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్లన్నసాగర్ నుంచే హైదరాబాద్‌కు తాగునీటి కోసం సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారన్నారు. రూ. 1500 కోట్ల ప్రాజెక్టును రూ. 7,500 కోట్లకు పెంచారని ఆరోపించారు. తెలంగాణ ప్రజల సొమ్మును మెగా కృష్ణా రెడ్డికి దోచి పెడుతున్నారంటూ కవిత తీవ్ర ఆరోపణలు చేశారు. కుంభకోణంలో భాగంగానే ప్రాజెక్టు అంచనాలు పెంచారని ఆరోపించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికపై జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ బిడ్డ సుదర్శన్ రెడ్డి గెలవాలని ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతి పదవికి సుదర్శన్ రెడ్డి వన్నె తెస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగం పట్ల జస్టిస్ సుదర్శన్ రెడ్డికి అంకితభావం ఉందన్నారు.




## ఆర్‌టిసి కొత్త పథకం యాత్రాదానం

**పెద్దల బర్త్‌డే రోజు పేదలకు పుణ్యతీర్థ సందర్శన**

**పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్,సెప్టెంబర్ 9:** సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టిజిఎస్ ఆర్‌టిసి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంగళవారం యాత్రాదానం కార్యక్రమ పోస్టర్ ను రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తో పాటు- ఈడీలు మునిశేఖర్, రాజశేఖర్, ఖుష్రోషా ఖాన్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, హెచ్ఓడీలు శ్రీధర్, శ్రీదేవి, ఉషాదేవి, ప్రభులత, కవిత, తదితరులు పాల్గొన్నారు. యాత్రదానం కార్యక్రమ నిర్వహణ కోసం పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు- చేసింది. వ్యక్తులతో పాటు- ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్స్, ఎన్‌జిఓలు స్పాన్సర్ చేసి అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటు-ంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకోచ్చు. యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేస్తే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఎసి, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్ ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు- చేస్తుంది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటు-ంది. స్థానిక ఆర్‌టిసి డిపో అధికారులను సంప్రదించి యాత్రాదానం కింద బస్సులను బుకింగ్ చేసుకోవచ్చు. ఆర్‌టిసి హెల్ప్ లైన్ నంబర్లు 040 69440000, 040 23450033 కాల్ చేసి సమాచారం ఇస్తే సంబధిత ఆర్‌టిసి అధికారులు ఫోన్ చేసి యాత్రాదాన టూర్ ప్యాకేజీల వివరాలను తెలియజేస్తారు. యాత్రాదాన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్రాదానం కార్యక్రమాన్ని అమల్లోకి తెస్తున్న ఆర్‌టిసి యాజమాన్యాన్ని అభినందించారు. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని చాలా మందికి ఉంటుందని, అలాంటి వారికి యాత్రాదానం కార్యక్రమం ఒక వరమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా టిజిఎస్ ఆర్‌టిసి యాత్రానిధికి విరాళాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు మెరుగైన ర్వాణా సేవలను అందించడంతో పాటు- సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ అన్నారు. భారతదేశంలోనే మొదటిసారిగా ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తోందని ఆయన వెల్లడించారు. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని కోరారు. ముఖ్యంగా సమాజ హితానికి ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్‌జిఓలు యాత్రాదానాన్ని వినియోగించుకోవాలన్నారు. యాత్రాదానం నిధికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్‌టిసి ఎండి సజ్జనార్ చెరో లక్ష రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఈ విరాళానికి సంబంధించిన చెక్ లను ఆర్‌టిసి ఉన్నతాధికారులకు అందజేశారు. మంత్రి విరాళాన్ని అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులకు, నిరుపేద విద్యార్థుల విహారయాత్రలకు వినియోగించనుండగా, ఆర్‌టిసి ఎండి సజ్జనార్ విరాళాన్ని అక్షయ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు తాడ్ బండ్ లోని సైన్స్ సెంటర్ లో సైన్స్ ప్రయోగాలు వీక్షించేందుకు వెళ్లేందుకు రవాణా సదుపాయం కోసం ఉపయోగిస్తారు.







## గచ్చిబౌలిలో 600 గజాల కబ్జా స్థలం స్వాధీనం

**హైడ్రా ఆపరేషన్‌లో పార్క్ స్థలానికి రక్షణ**

**హైదరాబాద్,సెప్టెంబర్ 9:** హైడ్రా ఏర్పాటైన నుంచి హైదరాబాద్ లో ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తోంది. కబ్జాకు గురైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షిస్తోంది. గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుంచి సెప్టెంబర్ 9న కాపాడినట్లు- హైడ్రా ప్రకటించింది. తెలంగాణ సెక్రటేరియట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ-కి చెందిన 24 ఎకరాల లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు- చేసింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు- చేసి పార్కు స్థలాలుగా గుర్తించింది. అక్రమంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరిపిన వారిపై విచారణ మొదలు పెట్టింది. ఎవరు అమ్మారు, ఎవరు కొనుగోలు చేశారనే దానిపై దానిపై దర్యాప్తు చేస్తోంది. ఇంకా ఎన్ని స్థలాలు అక్రమంగా అమ్మినారో గుర్తించి కేసులు నమోదు చేయనుంది హైడ్రా. ఇటీ-వలే ఆగస్టు 25న జూబ్లీహిల్స్ లో వంద కోట్ల విలువ చేసే భూమిని హైడ్రా కాపాడింది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ-కి ప్రజావసరాల కోసం ఉద్దేశించిన భూమి 20 ఏళ్లుగా కబ్జాకు గురైందని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగించింది. మొత్తం వంద కోట్ల రూపాయల విలువైన 2 వేల గజాల స్థలాన్ని కాపాడారు హైడ్రా అధికారులు.

## హిమాచల్ వరద ప్రాంతాల్లో ప్రధాని ఏరియల్ సర్వే

**తోణ సాయంగా 1500 కోట్లు ప్రకటించిన ప్రధాని**





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్ కు తక్షణ సాయం కింద ప్రధాని మోదీ రూ.1500 కోట్ల సాయం ప్రకటించారు. రాష్ట్రంలోని వరద ప్రభావిత, కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో పరిస్థితులను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఈ క్రమంలోనే మృతుల బంధువులకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు. హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే అనంతరం ప్రధాని మోదీ కాంగ్రాలో ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, గవర్నర్ శివప్రతాప్ శుక్లా తదితరులతో సమావేశమయ్యారు. సహాయక, పునరావాస చర్యలను సమీక్షించారు. నష్టాన్ని అంచనా వేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను పరామర్శించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రం వెన్నంటే ఉంటామని.. వరద ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల పునరుద్ధరణకు అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. సహాయక చర్యల్లో నిమగ్నమైన ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైన్యం, రాష్ట్ర యంత్రాంగం సేవలను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వరద నష్టాలను అంచనా వేసేందుకు కేంద్ర బృందాలు ఇప్పటికే హిమాచల్ ప్రదేశ్ లో పర్యటించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందాల నివేదికలతో రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తుల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మోదీ తెలిపారు. అనంతరం పంజాబ్‌లో పర్యటించారు.

## గ్రూప్-1పై తీర్పు చెంపపెట్టు

**నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్న హరీష్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 9:** గ్రూప్-1 పిటిషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. లోపభూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. సర్కారు నిర్లక్ష్యానికి నిరుద్యోగులు బలవుతున్నారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కండ్లు తెరవాలని, తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పాలన్నారు. గ్రూప్ 1 పరీక్ష మూల్యాంకనంలో అవకతవకలు.. పరీక్ష కేంద్రాల కేటాయింపు, హాల్ టికెట్ల జారీ, పరీక్ష ఫలితాల్లో అనుమానాలు, అక్రమాల ఆరోపణల నేపథ్యంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టని అన్నారు. లోప భూయిష్టంగా పరీక్షలు నిర్వహించి విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్న రేవంత్ రెడ్డి ఈ కోర్టు తీర్పుకు మీరు చెప్పే సమాధానం ఏమిటని ప్రశ్నించారు. హడావుడిగా పరీక్షలు నిర్వహించి, అవకతవకలకు పాల్పడ్డ నీ నిరాక్ష్యానికి విద్యార్థులు, నిరుద్యోగులు బలవుతున్నారు. నీ నిర్లక్ష్య, మోసపూరిత వైఖరికి సిగ్గుతో తలదించుకో. తెలంగాణ యువతకు క్షమాపణ చెప్పు అంటూ డిమాండ్ చేశారు.

## నిరుద్యోగులకు న్యాయం చేయాలి

**గ్రూప్-1 పరీక్షలు తిరిగి నిర్వహించాలి..**

**హైకోర్టు తీర్పు ఓ గుణపాఠం కావాలి**

**హైకోర్టు తీర్పును స్వాగతించిన కెటిఆర్**




**హైదరాబాద్, సెప్టెంబర్ 9 :** టీఎస్పీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక గుణ-పాఠమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిరుద్యోగ యువతకు న్యాయం లభించడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు నిజంగా హర్షించదగినది. గతంలో గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని నిరుద్యోగులు సాక్షాధారాలతో సహా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ, టీఎస్పీఎస్సీ మొండిగా వ్యవహరించింది. గ్రూప్-1 పరీక్షల్లోని అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు తాము ఎల్లప్పుడూ అండగా ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు 8 నెలలలోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని కోరుతూ, తక్షణమే చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పరీక్షల నిర్వహణలో జరిగిన తప్పులకు బాధ్యత వహిస్తూ యువతకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మళ్లీ అప్పీళ్లు, కోర్టు కేసులు అంటూ యువతకు అన్యాయం చేయవద్దని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు. విద్యార్థులు డిమాండ్ చేస్తున్న తీరుగా వెంటనే గ్రూప్ వన్ పరీక్షలను తిరిగి నిర్వహించి వేగంగా పూర్తి చేయాలని కేటీఆర్ కోరారు.

**జైరామ్ వ్యాఖ్యలు అహంకారపూరితం**

దేశ రాజకీయాలు కేవలం రెండు పార్టీలకే పరిమితం అన్నట్లుగా కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిరంతర వైఫల్యాలకు ప్రధాన కారణం ఇదేనని ధ్వజమెత్తారు. 'మాకు మద్దతివ్వకపోతే.. మీరు బీజేపీ పక్షాన ఉన్నట్లే' అనే అహంకారపూరిత వైఖరి దేశ రాజకీయాల్లో కాంగ్రెస్‌ను ఒంటరిని చేసిందని విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా కొన్ని పార్టీల వైఖరిపై జైరాం రమేష్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ ఘాటుగా బదులిచ్చారు. దేశం ఒకప్పుడు ఉన్నట్లుగా ఇప్పుడు రెండు ముక్కల దేశం కాదని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు బీటీమ్ కాదని, బీజేపీకి కూడా బీటీమ్ కాదని తేల్చి చెప్పారు. తాము తెలంగాణ ప్రజల 'ఏటీమ్' అని స్పష్టం చేశారు. ప్రాంతీయ పార్టీలను రాజకీయ ఆటల్లోకి లాగే బదులు, తమ పార్టీ ఎదుర్కొంటున్న వైఫల్యాలపై దృష్టి పెట్టాలని జైరాం రమేష్‌కు హితవు పలికారు.

## హవాలా మార్గంలో నైజీరాయాకు డబ్బు

**ఈగిల్ దాడుల్లో 3కోట్ల పైచిలుకు డబ్బు స్వాధీనం**



**హైదరాబాద్, సెప్టెంబర్ 9:** పలు రాష్ట్రాల్లో తెలంగాణా ఈగల్ టీం స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. ముంబై, ఢిల్లీ, రాజస్థాన్, అహ్మదాబాద్, పుణె, హైదరాబాద్, గోవా ప్రాంతాల్లో ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి నైజీరియా సహా ఇతర దేశాలకు హవాలా ద్వారా నగదు పంపేందుకు సహకరిస్తున్న 20మందిని అరెస్ట్ చేసింది. నిందితులు మనీ లాండరింగ్ కు పాల్పడుతూ విదేశాల్లో ఉన్న డ్రగ్ డాన్లకు సహకరిస్తున్నట్లు- తేల్చారు. వీరంతా డ్రగ్స్ విక్రయాల ద్వారా వచ్చిన సొమ్మును నైజీరియా తరలిస్తున్నట్లు- గుర్తించారు. 20 మంది నిందితుల నుంచి ఇప్పటి వరకూ రూ. 3 కోట్ల 84 వేల హవాల డబ్బును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. హైదరాబాద్ లో డ్రగ్స్ ను అరికట్టడానికి తెలంగాణ ప్రభుత్వం ఈగల్ టీ-ంను ఏర్పాటు- చేసిన సంగతి తెలిసిందే. ఇటీ-వల హైదరాబాద్ కేంద్రంగా ఫార్మా ముసుగులో పలు కంపెనీల్లో పెద్ద ఎత్తున డ్రగ్స్ తయారీ చేస్తున్న ముఠాను పోలీసులు ఛేధించారు. ఇక్కడ డ్రగ్స్ తయారు చేసి పలు రాష్ట్రాలు, దేశాలకు సరఫరా చేస్తున్నట్లు- తేల్చారు.

## ప్రజాకవి కాళోజీకి నివాళి




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...




# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ఎన్నిక

- 452 ఓట్లు పొందిన ఎన్డీయే కూటమి అభ్యర్థి
- ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు
- తొలి ఓటు వేసిన ప్రధాని మోడీ
- వీల్‌ఛైర్‌లో వచ్చి ఓటేసిన మాజీప్రధాని దేవేగౌడ















**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఎన్నికల పోలింగ్ ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తొలి ఓటు వేశారు. ఆ వెంటనే ఆయన వరద బాధత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌కు బయలుదేరారు. 768 మంది ఎంపీలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు- చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు- హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు- ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు- సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు- బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ పక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ క్యూలో నిలబడి ఓటు వేయడం అందర్నీ ఆకట్టుకుంది. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు జైరామ్ రమేష్, శశిథరూర్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ వీల్‌చైర్‌పై పార్లమెంటుకు వచ్చి ఓటు వేశారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, అర్జున్ రామ్ మేఘ్వాల్, కిరణ్ రిజిజు, చిరాగ్ పాశ్వాన్, కిషన్ రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాజ్యసభ డిప్యూటీ- చైర్‌పర్సన్ హరివంశ్, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్ తదితర ప్రముఖులు ఓటు- హక్కును వినియోగించుకున్నారు. వివిధ కారణాల రీత్యా ఓటింగ్‌ను బాయ్‌కాట్ చేస్తున్నట్టు భారత్ రాష్ట్ర సమితి, బిజూ జనతాదళ్ , శిరోమణి అకాలీదళ్ ప్రకటించాయి. బీఆర్ఎస్‌కు నలుగురు రాజ్యసభ ఎంపీలు, బీజేడీకి ఏడుగురు రాజ్యసభ ఎంపీలు, శిరోమణి అకాలీదళ్‌కు ఒక ఎంపీ ఉన్నారు.

## సంపాదకీయం




# స్థానిక సమరంపై మీనమేషాలు!

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరుగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం.. ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్భకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్దం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్దం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్దకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ద తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుధ్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

# భారత్‌కు వ్యతిరేకంగా సెనేటర్ వ్యాఖ్యలు

## క్షమాపణలు చెప్పాలని ప్రధాని సూచన





**సిడ్నీ, సెప్టెంబర్ 9:** భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవనవ్యయాలకు భారత వలసదారులను నిందిస్తూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ విమర్శలు చేశారు. తమకు ఓట్లు పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ఈ సందర్భంగా అల్బనీస్‌కు చెందిన ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ పైనా ఆమె వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చని ప్రైస్ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్-ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారంతా డిమాండ్ చేశారు. సొంత పార్టీ కూడా ఆమె వైఖరిని ఖండించింది. ప్రైస్ విమర్శలపై అల్బనీస్ స్పందించారు. భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆమె సొంత పార్టీ నేతలు కూడా అదే చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారిక లెక్కల ప్రకారం.. 2023 నాటికి భారత సంతతికి చెందిన 8,45,800 మంది ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. గత దశాబ్దకాలంతో పోలిస్తే అది రెట్టింపు సంఖ్య. ఈ నిరసనల నేపథ్యంలో కమ్యూనిటీ గ్రూపులతో న్యూసౌత్ వేల్స్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. భారత వలసదారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఇక ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ సునిశితంగా పరిశీలిస్తోంది. ఎప్పటికప్పుడు ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

# పాట్నా-ఢిల్లీ మధ్య వందేభారత్ స్లీపర్ ట్రైన్

## బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్లాన్



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9:** వందేభారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్ రైలును భారతీయ రైల్వేశాఖ ప్రారంభించ నున్నది. ఢిల్లీ నుంచి పాట్నా మధ్య తొలి వందేభారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు ఆ శాఖ ఏర్పాట్లు చేస్తున్నది. ఈ రైలు ప్రయాగ్‌రాజ్ మీదుగా వెళ్తుంది. అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వందేభారత్ స్లీపర్ రైలును ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ భావిస్తున్నట్లు- తెలుస్తోంది. నవంబర్ 22వ తేదీన ప్రస్తుత అసెంబ్లీ గడువు ముగుస్తుంది. అయితే ఆ తేదీలోగానే ఎన్నికల కమిషన్ ఎన్నికల పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. నవంబర్ 15లోగా ఎన్నికలు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటి వరకు కేవలం డే జర్నీ వందేభారత్ రైళ్లను మాత్రం నడుస్తున్నాయి. అయితే వందేభారత్ స్లీపర్ రైళ్ల వల్ల రాత్రి జర్నీ కూడా సుఖంగా సాగనున్నది. దీపావళి సీజన్ సందర్భంగా ఆ రైళ్లను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఢిల్లీ, పాట్నా మధ్య ప్రయాగ్‌రాజ్ మార్గంలో వెళ్లే వందేభారత్ రైలు కేవలం 11.5 గంటల్లో తన జర్నీ పూర్తి చేస్తుంది. అయితే ఇదే మార్గంలో వెళ్లే రాజధాని ఎక్స్‌ప్రెస్‌కు 23 గంటల సమయం పడుతోంది. బీఎంఈఎల్ కంపెనీ వందేభారత్ స్లీపర్ రైలును ఉత్పత్తి చేస్తున్నంది. ప్రస్తుతం రాజధాని ఎక్స్‌ప్రెస్, తేజస్ ఎక్స్‌ప్రెస్‌లో ఉన్న ట్రావల్ ఆప్షన్ల కంటే ఆధునిక రీతిలో వందేభారత్ స్లీపర్ రైలును ప్రవేశపెడుతున్నారు. ఆ రైలు గంటకు సుమారు 180 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. వందేభారత్ స్లీపర్ రైళ్లలో కేవలం 16 కోచ్‌లు ఉంటాయి. వీటిల్లో 11 ఏసీ-3 -టైర్ కోచ్‌లు, రెండు ఏసీ 2 -టైర్, ఓ ఏసీ ఫస్ట్‌క్లాస్ కోచ్ ఉంటుంది. సెన్సార్ ఆధారిత ఇంటర్ కమ్యూనికేషన్ డోర్లు ఉన్నాయి.

# నేపాల్‌లో ఆందోళనలు తీవ్రం

## మంత్రి బిష్ణుప్రసాద్‌ను తరిమికొట్టిన జనం

## మాజీప్రధాని ఇంటికి నిప్పపెట్టడంతో సతీమణి సజీవ దహనం

**ఖాట్మండ్, సెప్టెంబర్ 9:** సోషల్ మీడియా బ్యాన్‌తో నేపాల్‌లో ఆందోళనలు ఎగిసిపడుతున్నాయి. జెన్ జెడ్ యువత ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సోమవారం భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మంది మరణించడం అగ్నికి ఆజ్యం పోసినట్లు అయింది. ఆందోళనకారులు ప్రధాని కేపీ శర్మ ఓలి నివాసంతో పాటు అధ్యక్ష, సుప్రీంకోర్టు, పార్లమెంట్ భవనాలపై దాడి చేసి, నిప్పటించారు. ఇదిలా ఉంటే, నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడెల్ (65) ఖాట్మాండు వీధుల్లో ఉరికించి కొట్టారు. మాజీ ప్రధాని ఝలనాథ్ ఖనాల్ ఇంటికి ఆందోళనకారులు నిప్పటించారు. ఇంటిలో ఉన్న ఆయన భార్య కాలిన గాయాలతో మరణించారు. మాజీ ప్రధాని భార్య రాజ్యలక్ష్మి చిత్రాకార్ మంగళవారం సజీవదహనం అయ్యారని పలు రిపోర్టులు చెబుతున్నాయి.



నిరసనకారులు ఆమెను తన ఇంట్లో బంధించిన ఇంటికి నిప్పటించారు. ఈ సంఘటన రాజధాని ఖాట్మాండులోని డల్లు ప్రాంతంలో జరిగింది. చిత్రకర్‌ను కీర్తిపూర్ బర్న్ ఆస్పత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ మ-రణించారు.

# బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**బాసర, సెప్టెంబర్ 9:** బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్22వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 3వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.

# కేకేఆర్‌లో నాకు గౌరవం దక్కలేదు

## అందుకే కేకేఆర్ నుండి బయటకు వచ్చా
## శ్రేయాస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు



ఐపీఎల్ 2024లో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు టైటిల్ అందించిన శ్రేయాస్ అయ్యర్ ఆ వెంటనే జట్టును వీడాడు. అసలు కేకేఆర్ నుంచి ఎందుకు బయటకు వచ్చాడని అప్పట్లో తెగ రూమర్స్ వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో వాటన్నింటికి క్లారిటీ ఇచ్చాడు. పంజాబ్ కింగ్స్‌లో తనకు లభించిన గౌరవం కేకేఆర్‌లో లేదని తెలిపాడు. పంజాబ్ జట్టులో స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకోగలిగానని, కేకేఆర్‌లో మాత్రం చర్చల్లో భాగస్వామినే కానీ పూర్తి స్వేచ్ఛ లేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఐపీఎల్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్‌గా పేరు తెచ్చుకున్న శ్రేయాస్ అయ్యర్.. కోల్‌కతా నైట్ రైడర్స్‌కి ట్రోఫీ అందించి బయటకొచ్చాడు. కేకేఆర్ ఫ్రాంఛైజీనే అయ్యర్‌ని వదిలేసిందని కొందరు అంటుంటే.. తానే బయటకు వచ్చానని శ్రేయాస్ అయ్యర్ అంటున్నాడు. పంజాబ్ కింగ్స్‌లో దక్కిన గౌరవం.. కేకేఆర్‌లో లేదంటూ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చి వెంట్రుకవాసిలో టైటిల్‌ను కోల్పోయిన శ్రేయాస్ అయ్యర్ .. కేకేఆర్‌లో తాను పూర్తిగా ఇమడలేక పోయానని ఎమోషనల్ అయ్యారు. చర్చల్లో భాగంగా మాత్రమే ఉన్నానని, కానీ పూర్తి స్థాయి స్వేచ్ఛ దక్కలేదని చెప్పాడు. అయితే, పంజాబ్ కింగ్స్ మేనేజ్‌మెంట్, కోచ్‌లు మాత్రం తన మాట వినాలనే తపన చూపారని.. అందుకే కెప్టెన్సీలో స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నానంటూ వెల్లడించాడు. నేను కెప్టెన్‌గా, ఆటగాడిగా జట్టుకు చాలా ఇస్తాను. నాకు గౌరవం దక్కితేనే అన్నీ సాధ్యమవుతాయి. పంజాబ్ కింగ్స్‌లో అదే జరిగింది. అక్కడ కోచ్‌లు, మేనేజ్‌మెంట్, ఆటగాళ్లు.. అందరూ నాకు అండగా నిలిచాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన ఉత్సాహంతో జట్టులో చేరినప్పుడు వాళ్లంతా నా మాట వినాలనే తపన చూయించారు. ఆ కారణంతోనే మైదానంలో, బయటా నేను స్పష్టమైన నిర్ణయాలు తీసుకోగలిగాను. మేనేజ్‌మెంట్, కోచ్‌లతో జరిగే ప్రతి మీటింగ్‌లో పాల్గొని వ్యూహాత్వకంగా సహకరించడం నాకు చాలా ఇష్టం" అని తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడు.ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచిన తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ నుంచి శ్రేయాస్ అయ్యర్ బయటకు రావడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే, తాను తీసుకున్న నిర్ణయం వెనుక తెలియని బాధ ఉందని శ్రేయాస్ మాటల్లోనే తెలిసింది. కేకేఆర్‌లో కెప్టెన్‌గా వ్యవహరించినప్పటికీ, పంజాబ్‌లోలా పూర్తి స్వేచ్ఛతో వ్యవహరించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. కేకేఆర్‌లో నేను చర్చల్లో భాగమే అయినా.. పూర్తిగా ఇమడలేక పోయాను. కానీ ఇప్పుడు ఉన్న స్థాయికి రావడానికి మాత్రం చాలా కష్టపడ్డాను అని శ్రేయాస్ అయ్యర్ వెల్లడించాడు. ఐపీఎల్, దేశవాళీ, వన్డే క్రికెట్‌లో రాణించిన శ్రేయాస్ అయ్యర్‌ను బీసీసీఐ పూర్తి స్థాయిలో గుర్తించకపోవడం బాధాకరం. ఐపీఎల్ తర్వాత ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో ఛాన్స్ ఇవ్వని బీసీసీఐ, ఆసియా కప్ 2025 స్క్వాడ్‌లో కూడా మొండిచేయి చూయించింది. శ్రేయాస్‌ను కావాలనే పక్కనబెడుతున్నారన్న విమర్శలు ఎక్కువవ్వడంతో.. ఆస్ట్రేలియా ఏతో జరిగే అనధికారిక నాలుగు రోజుల టెస్టు సిరీస్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా ఎంపిక చేశారు.



# గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు

## ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి టీమిండియా

**తుది జట్టులో జితేశ్ శర్మకు అవకాశం దక్కేనా?**

**కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశే..!?**

**ఆసియా కప్ పై టీమిండియా తీవ్ర కసరత్తు**

ఆసియా కప్‌లో కుల్దీప్ యాదవ్‌కు మరోసారి నిరాశ ఎదురుకానుంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ ఒక స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. వరుణ్ చక్రవర్తి స్పిన్ బాధ్యతలు చేపట్టనుండగా, ఆల్‌రౌండర్లు అక్షర్ పటేల్, శివమ్ దుబే కూడా జట్టులో స్థానం సంపాదించారు. సంజూ శాంసన్‌ను కాదని జితేశ్ శర్మకు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వ్యూహాలతో జట్టు కూర్పులో మార్పులు చోటుచేసుకుంటున్నాయి.టీమిండియా మిస్టీరియస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కి మళ్లీ మొండిచేయే దక్కనుంది. ఆసియా కప్ టీమిండియా ఆరంభ మ్యాచ్‌లో ఊహించని మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్స్‌లో న్యూజిలాండ్‌లో ఆడిన తర్వాత మళ్లీ ఇప్పటి వరకు కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఆడిందే లేదు. అయితే, దుబాయ్ వేదికగా జరిగే ఆసియా కప్‌లో అయినా తన సత్తా చూపాలని కుల్దీప్ భావించినా.. ఇక్కడా నిరాశే మిగిలేట్టు ఉంది. యూఏఈతో జరిగే మ్యాచ్‌లో భారత్ కేవలం ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్, ముగ్గురు సీమర్లతో బరిలోకి దిగాలని అనుకుంటోంది. ఆసియా కప్ 2025లో భాగంగా భారత్ – యూఏఈ మధ్య జరిగే మ్యాచ్‌లో టీమిండియా స్పిన్ అటాక్‌లో వరుణ్ చక్రవర్తి ఒక్కడే ఉంటాడని తెలుస్తోంది. వరుణ్‌తో పాటు ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ కూడా బౌలింగ్ చేయనున్నాడు. ఇంకా అవసరమైతే అభిషేక్ శర్మ సేవలు కూడా ఉపయోగించుకుంటామని బీసీసీఐ



గతంలోనే చెప్పింది. టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ కూడా కుల్దీప్ యాదవ్ ప్లేయింగ్ 11లో ఉండడు అనే చెబుతున్నాడు. "అతను చాలా ప్రొఫెషనల్ అథ్లెట్. ఇంగ్లండ్ టూర్‌లో మ్యాచ్‌లు ఆడకపోయినా నిరంతరం కష్టపడ్డాడు. అతను తన శిక్షణలో దృష్టి పెట్టి, లక్ష్యాలను సాధించడానికి కృషి చేస్తున్నాడు. ఇప్పుడు మన చేతిలో ఉన్నది ట్రైనింగ్ సమయంలో గడిపే ప్రతి ఓవర్‌కి అర్థవంతమైన ఉద్దేశం ఇవ్వడం మాత్రమే" అని మోర్కెల్ అన్నాడు.టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత జట్టులో ఆల్‌రౌండర్లదే హవాగా మారింది. స్పిన్ ఆల్‌రౌండర్, పేస్ ఆల్‌రౌండర్లనే ప్లేయింగ్ 11లో ఎంపిక చేస్తున్నారు. కేవలం టీ20లే కాకుండా ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో కూడా గంభీర్ ఇదే వ్యూహాన్ని అమలు చేసి వాషింగ్టన్ సుందర్‌కి ఛాన్స్ ఇచ్చాడు. ఆసియా కప్‌లో హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్‌తో పాటు శివమ్ దుబేని మూడో ఆల్‌రౌండర్‌గా ఫిట్ చేస్తున్నారు. రవీంద్ర జడేజా టీ20ల నుంచి రిటైర్డ్ అయిన తర్వాత ఆ స్థానాన్ని దుబేతో ఫిల్ చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. యూఏఈపై జరగనున్న తొలి మ్యాచ్‌లో సంజూ శాంసన్‌ను పక్కనబెట్టి యువ ఆటగాడు జితేశ్‌ని బరిలోకి దింపాలని టీమిండియా చూస్తోంది. నెట్ సెషన్‌లో కనిపించిన దాని ప్రకారం జితేశ్‌తో ఎక్కువ కీపింగ్ ప్రాక్టీస్ చేయించారు. సంజూ ఓపెనర్ స్థానాన్ని శుభమన్ గిల్‌తో భర్తీ చేసి జితేశ్‌ను నెంబర్ 7లో ఆడించాలని గౌతమ్ గంభీర్ చూస్తున్నట్లు అర్థమవుతోంది. బౌలింగ్ విభాగంలో జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్ మెయిన్ సీమర్లుగా రానున్నారు. మూడో పేసర్‌గా హర్షిత్ రాణా ఎంపికపై ప్రస్తుతానికి ఎలాంటి క్లారిటీ లేదు. మొదటి మ్యాచ్ నుంచే రాణాని ఎంపిక చేయడం ఎందుకనే ఆలోచనలో బీసీసీఐ ఉంది. మొత్తం మీద ముగ్గురు సీమర్లు, ఒక స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో టీమిండియా రేపు యూఏఈపై బరిలోకి దిగనుంది.

**టీమిండియా జట్టు అంచనా**

అభిషేక్ శర్మ, శుభమన్ గిల్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శివమ్ దుబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జస్ప్రిత్ బుమ్రా, అర్షదీప్ సింగ్.

# గ్రేట్ బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మకు చోటు లేదు

## కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ వివాదాస్పద వ్యాఖ్యలు



టీమిండియా ఆల్‌టైమ్ గ్రేట్ బ్యాటర్ల జాబితాలో వన్డే కెప్టెన్ రోహిత్ శర్మకు చోటు లేదని వివాదాస్పద కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాల స్థాయికి రోహిత్ శర్మ చేరుకోలేదన్నాడు. తాజాగా దూరదర్శన్‌లో వచ్చే గ్రేట్ ఇండియన్ క్రికెట్ షాలో పాల్గొన్న సంజయ్ మంజ్రేకర్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మ అసాధారణ ప్రదర్శన కనబర్చినా.. దిగ్గజాల స్థాయిని అందుకోలేకపోయాడని అభిప్రాయపడ్డాడు.'నా అభిప్రాయం ప్రకారం టీమిండియా ఆల్‌టైమ్ గ్రేట్ బ్యాటర్ల జాబితాలో రోహిత్ శర్మ లేడు. అందుకు అతను సరిపోడు. ఎందుకంటే సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, రాహుల్ ద్రవిడ్, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాల స్థాయిని రోహిత్ శర్మ చేరుకోలేదు. అయితే కెప్టెన్‌గా రోహిత్ శర్మకు తిరుగులేదు. అతని స్వార్థరహిత కెప్టెన్సీని కచ్చితంగా కొనియాడాల్సిందే. ముఖ్యంగా 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత ప్రజల్లో అతనిపై ఉన్న ప్రేమ మరింత రెట్టింపు అయ్యింది. అతను ఎప్పుడూ తన గురించి ఆలోచించలేదు. జట్టు కోసం తన స్వప్రయోజనాలను కూడా త్యాగం చేసేందుకు సిద్ధమయ్యాడు. అదే అతన్ని పత్యేకంగా నిలబెట్టింది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో అతని ఆధిపత్యం చూడముచ్చటగా ఉండేది.ఒకే వన్డే ఇన్నింగ్స్‌లో అలవోకగా 300 పరుగులు చేసేంత ఆధిపత్యం చెలాయించేవాడు. కానీ భారత ఆల్‌టైమ్ గ్రేట్ బ్యాటర్ల గురించి మాట్లాడినప్పుడు టెస్ట్ క్రికెట్‌ను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ రెడ్ బాల్ ఫార్మాట్‌లో రోహిత్ శర్మ అంతగా ప్రభావం చూపలేదు. అందుకే అతను భారత ఆల్‌టైమ్ గ్రేట్ బ్యాటర్లలో ఒకడు కాదని చెబుతున్నా.'అని సంజయ్ మంజ్రేకర్ పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలపై రోహిత్ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోహ్లీ, సచిన్, గవాస్కర్ కంటే కూడా రోహిత్ గొప్ప ఆటగాడు, నాయకుడని కామెంట్ చేస్తున్నారు. రోహిత్ సారథ్యంలో భారత్ రెండు ఐసీసీ టైటిళ్లు గెలిచిందని గుర్తు చేస్తున్నారు. సంజయ్ మంజ్రేకర్‌కు బుద్ధి లేదని ఘాటుగా విమర్శిస్తున్నారు.సంజయ్ మంజ్రేకర్ చెప్పినట్లు టెస్ట్ క్రికెట్‌లో రోహిత్ శర్మకు గొప్ప రికార్డ్ లేదు. కానీ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో భారత బ్యాటర్‌గా హిట్ మ్యాన్ కొనసాగుతున్నాడు. మూడు ఫార్మాట్లలో కలిపి అతను 19,700 పరుగులు చేశాడు. 67 టెస్ట్‌ల్లో 4301 పరుగులు చేసిన హిట్ మ్యాన్.. వన్డేల్లో 11, 168 రన్స్ చేశాడు. వన్డే ఫార్మాట్‌లో మూడు డబుల్ సెంచరీలు బాదిన ఏకైక బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. అంతేకాకుండా అత్యధిక వ్యక్తిగత స్కోర్ (264) రికార్డ్ కూడా రోహిత్ పేరిటే ఉంది. టీ20లతో పాటు టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ.. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.

# మేము కేవలం క్రీడాకారులం

**సంఘటనపై ఎలా స్పందించాలో తెలియలేదు**

**ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసింది**

**అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు**

**బెంగళూరు విషాదంపై దినేష్ కార్తీక్ స్పందన**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన తర్వాత బెంగళూరులో అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాల సందర్భంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జూన్ 4, 2025న జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. లోపల ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా, వెలుపల అభిమానులు ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఆర్‌సీబీ ఫ్రాంఛైజీ, ఆటగాళ్లు స్పందించకపోవడంపై కూడా చాలామంది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై చాలా నెలల పాటు మౌనంగా ఉన్న ఆర్‌సీబీ బ్యాటింగ్ కోచ్ దినేష్ కార్తీక్, ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్‌లో మొదటిసారి మాట్లాడారు. ఆ రోజు జరిగిన సంఘటనను ఆయన గుర్తు చేసుకుంటూ.. ఆ విషాదం తమ ఆటగాళ్లందరినీ తీవ్ర షాక్‌కు గురి చేసిందని చెప్పారు. ఆటగాళు ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో తెలియని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. "మేము బెంగళూరులో ఉన్నాము. మేము ఒక ఈవెంట్‌కు వెళ్లమని చెప్పారు. కానీ మేము అక్కడికి వెళ్ళినప్పుడు మమ్మల్ని వెనక్కి పంపించారు. అప్పుడు ఏం జరిగిందో కూడా మాకు అర్థం కాలేదు. మేము కేవలం క్రీడాకారులం. ఇలాంటి సంఘటన జరిగినప్పుడు ఎలా స్పందించాలో తెలియదు. ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నాను" అని దినేష్ కార్తీక్ చెప్పారు. ఆ విషాదం తర్వాత ఆటగాళ్లంతా మౌనంగా ఉండిపోయారని కార్తీక్ తెలిపారు. "ఆర్‌సీబీకి అంత పెద్ద అభిమానుల బలం ఉంది. కానీ, ఆ సంఘటన మా సంబరాలన్నింటినీ నాశనం చేసింది. నేను చూసిన వాటిలో అది అత్యంత బాధాకరమైన విషయాలలో ఒకటి. ఆ తల్లిదండ్రులు, కుటుంబాలు ఎలాంటి బాధను అనుభవిస్తున్నారో నేను ఊహించలేను. వారికి ఏదో ఒక విధంగా సహాయం చేయగలమని నేను ఆశిస్తున్నాను" అని ఆయన అన్నారు. ఈ దుర్ఘటన జరిగిన దాదాపు మూడు నెలల తర్వాత ఆగస్టు 28న ఆర్‌సీబీ దీనిపై స్పందించింది. బాధితుల కుటుంబాలను ఆదుకోవడానికి ఒక కార్యక్రమాన్ని ప్రకటించింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిరోధించడానికి ఆర్‌సీబీ కేర్స్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆ సోషల్ మీడియా పోస్ట్‌లోనే దినేష్ కార్తీక్ మొదటిసారిగా స్పందించి, బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "జూన్ 4న తమ ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలందరికీ నా హృదయపూర్వక సానుభూతి. మీరు పడిన బాధను నేను ఊహించలేను. ఈ క్లిష్ట సమయంలో మీకు శక్తి ఇవ్వాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు.

ఆర్‌సీబీ భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా, అభిమానుల భద్రత కోసం ఒక మానిఫెస్టోను ప్రకటించింది:

1. ఆర్థిక సహాయానికి మించిన మద్దతు: బాధిత కుటుంబాలకు వేగంగా, పారదర్శకంగా సహాయం అందిస్తుంది.
2. సురక్షితమైన వాతావరణం కల్పించడం: స్టేడియం అధికారులు, క్రీడా సంస్థలు, లీగ్ భాగస్వాములతో కలిసి గ్రూప్ నిర్వహణ ప్రోటోకాల్‌లను రూపొందిస్తుంది.
3. కమ్యూనిటీలకు అవకాశాలు కల్పించడం: గ్రామీణ కర్ణాటకలోని సిద్ధి కమ్యూనిటీతో ప్రారంభమైన సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుంది.
4. స్వతంత్ర పరిశోధన, సేఫ్టీ పై పెట్టుబడి: ఫ్యాన్–సేఫ్టీ ఆడిట్ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, మైదానంలో పనిచేసే సిబ్బందికి గ్రూప్ మెయింటెనెన్స్, అత్యవసర ప్రతిస్పందనపై ప్రతేడాది ట్రైనింగ్ ఇస్తుంది.
5. అభిమానుల జ్ఞాపకాలను శాశ్వతం చేయడం: బెంగళూరులో ఆర్‌సీబీ అత్యంత గొప్ప అభిమానుల పేర్లు, కథలు, స్ఫూర్తిని గౌరవించడానికి ఒక ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేస్తుంది.
6. క్రీడల ద్వారా భవిష్యత్తును నిర్మించడం: జట్టుపై విశ్వాసం కేవలం స్టాండ్స్‌కే పరిమితం కాకుండా, స్టేడియంలో ఉద్యోగాలు కల్పించడం, స్థానిక ప్రతిభను పోషించడం, భవిష్యత్ క్రీడా నిపుణులకు మద్దతు ఇస్తుంది.

ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పినప్పుడు, దానిని ఎలా మార్చగలం. అది మారి ఉంటే బాగుండు అని కోరుకుంటున్నానని అన్నారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..





# మమ్ముల‌ను శత్రువుల్లా ఎందుకు చూస్తున్నారు

## మేమేం తప్పు చేశాం..నటుడు మోహన్ లాల్


అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఇటీవల ఎన్నికయ్యారు. ఆమె కంటే ముందు ఆ పదవిలో ఉన్న మోహన్‌లాల్ తాను రాజీనామా చేసేందుకు దారితీసిన పరిస్థితుల గురించి తాజాగా మాట్లాడారు. తనతో పాటు, తన కార్యనిర్వాహక కమిటీ–లోని ఇతర సభ్యులను చాలామంది శత్రువుల్లా చూస్తున్నారన్నారు. అధ్యక్షుడు అనేది కేవలం ఒక పదవి. ఏదైనా సమస్య వస్తే దానికి అధ్యక్షుడు ఒక్కడే కారణమా? చాలామంది నాపై శత్రుత్వం పెంచుకున్నారు. అలా అని అందరూ నన్ను ద్వేషించారని నేను చెప్పడం లేదు. ఏదేమైనా నన్ను శత్రువులా ఎందుకు చూస్తున్నారో ఇప్పటికీ అర్థంకావడం లేదు. నాతోపాటు– రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీ–లోకి వస్తారా, లేదా అనేది పూర్తిగా వారి నిర్ణయం. అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్‌ను ఎన్నుకోవడం గొప్ప విషయం. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన విషయాలు ఇప్పుడు వారు సంకోచం లేకుండా చర్చించుకోవచ్చు. 'అమ్మ'కు సపోర్ట్ ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటాను అని తెలిపారు. ఇక అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు నాయకత్వం వహించడానికి యువకులు ఎందుకు ముందుకురావడం లేదనే ప్రశ్నకు మోహన్‌లాల్ సమాధానమిచ్చారు. 'యువకులు ముందుకురావాలని మనం అనుకుంటే సరిపోదు. వారు బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. బహుశా వారికి అంత సహనం లేదేమో' అని తెలిపారు. మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ– గతేడాది ఓ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. ఆ చిత్ర సీమలో పనిచేసే మహిళలు క్యాస్టింగ్ కౌచ్, లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని ఆ నివేదికలో హేమ కమిటీ– పేర్కొంది. దీంతో అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్ రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులు ఉన్న మొత్తం పాలక మండలి తమ పదవుల నుంచి వైదొలిగింది.

# ఏఐ సాయంతో అశ్లీల కంటెంట్

## హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్



బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు– ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు– ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరఫున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి ఆఒ ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడుతోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్టు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు హైకోర్టు తెలిపింది.



# ఆశలన్నీ ప్రభాస్ మీదే పెట్టుకుంది!

మలయాళి ముద్దుగుమ్మ మాళవిక మోహనన్ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలంకు పైగా అయింది. అయితే ఇప్పటి వరకు ఒకటి రెండు సినిమాలు తప్ప పెద్దగా విజయాలను ఈమె సొంతం చేసుకోలేక పోయింది. హీరోయిన్‌గా ఈమె చేస్తున్న సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలను అందించడంలో విఫలం అవుతున్నాయి. గత ఏడాది ఈమె నటించిన తంగలన్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా ఫలితం తారుమారు అయింది, అంతే కాకుండా ఆ సినిమాలో ఈమె పోషించిన పాత్ర కారణంగా అసలు ఉందా లేదా అన్నట్లుగా కామెంట్స్ వచ్చాయి. ప్రస్తుతం మాళవిక మోహనన్ చేతిలో అరకొర సినిమాలు మాత్రమే ఉన్నాయి. అందులో ప్రభాస్‌తో నటిస్తున్న రాజాసాబ్ ఒకటి అనే విషయం తెల్సిందే. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్న విషయం తెలిసిందే. ముగ్గురు హీరోయిన్స్‌లో ఒక హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటిస్తోంది. ఇప్పటికే ఈమె పార్ట్ షూటింగ్ పూర్తి అయిందని సమాచారం. రాజాసాబ్ ఈ ఏడాది ఆరంభంలో విడుదల కావాల్సి ఉండగా అనేక కారణాల వల్ల సినిమా వాయిదా పడుతూ వచ్చింది. మొదట ప్రభాస్ బిజీగా ఉండటం వల్ల షూటింగ్ ఆలస్యం అయింది, ఆ తర్వాత వీఎఫ్ఎక్స్ కారణంగా ఆలస్యం అవుతూ వస్తోంది. ఈమధ్య కాలంలో ఎక్కువ సినిమాలు వీఎఫ్ఎక్స్ ఆలస్యం కారణంగా వాయిదా పడుతూ వస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాపై ఆశలు పెట్టుకుని మాళవిక మోహనన్ ఎదురు చూస్తున్న విషయం తెల్సిందే.




# యాక్సిడెంట్ వార్తలు అబద్ధం: నటి కాజల్

అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.

# హైదరాబాద్, విజయవాడల్లో ఓజీ ప్రీరిలీజ్ ఈవెంట్స్

## హైదరాబాద్ ఈవెంట్‌కు చిరు ?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీరిలీజ్ ఈవెంట్లు నిర్వహించనున్నట్టు సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు– అని ముందే ఊహిస్తున్నాయి. ఇటీవల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షప ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేస్తున్నాయి . ఓజీ బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవెల్‌లో ఉండబోతుందని టాక్. ఈ సినిమా కోసం థమన్ బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నాడట.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
10 సెప్టెంబర్ 2025


# ఘనంగా అంతర్జాతీయ ఆక్షరాస్యత దినోత్సవం




- అపోలో యూనివర్శిటీలో ఘనంగా అంతర్జాతీయ ఆక్షరాస్యత దినోత్సవం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, సెప్టెంబర్ 09:** అక్షరాస్యత విలువలను ప్రతిబింబిస్తూ ది అపోలో యూనివర్శిటీ స్టూడెంట్స్ ఫోటోగ్రఫీ క్లబ్, రీడర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం %-% 2025ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ %-% "భారతదేశం వంటి బహుభాషా దేశంలో అక్షరాస్యత ఒక సవాలు మాత్రమే కాకుండా ఒక ప్రత్యేకమైన అవకాశం కూడా. ప్రతి భాషా జ్ఞానం మన సంస్కృతిని మరింత సంపన్నం చేస్తుంది. నేటి ఆధునిక సమాజంలో సాంప్రదాయిక అక్షరాస్యతతో పాటు డిజిటల్ లిటరసీ, హెల్త్ లిటరసీ, సైన్స్ లిటరసీ వంటి అంశాలను అవగాహన చేసుకోవడం అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ జగదీషన్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎం. జీవన్‌కుమార్, డాక్టర్ నాగేశ్వరరావు, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జీవన్‌కుమార్ బహుకరించిన ప్రముఖ రచయితల పుస్తకాలను వైస్ ఛాన్సలర్ డాక్టర్ వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు చేతుల మీదుగా రీడర్స్ క్లబ్‌కు అందజేశారు.

# రాజీ మార్గమే... రాజ మార్గం-ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్

- జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం.



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 9 :** ఈ నెల 13వ తేదీన "జాతీయ లోక్ అదాలత్"ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోండి వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి... ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజ మార్గమని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీ పడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 13.09.2025 వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ గారు అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్‌ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దీని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

# వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

- వాకిటి శ్రీ హరన్న సేవ సమితి వ్యవస్థాపకులు ఏ రవికుమార్



**నేటి సాక్షి, నారాయణపేట :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సహకారంతో రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరి అన్న సేవ సమితి ఆధ్వర్యంలో ఉట్కూరు మండలం కేంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అయింది, గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం లో గ్రామ పరిసర ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా 150 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా80 మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్ నగర్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ కు ప్రత్యేక వాహనంలో తరలించడం జరిగింది, ఉట్కూర్ మండలం లోని చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న రీతిలో ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి చూపు ఉండాలనే ఉద్దేశంతో గౌరవ శ్రీ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారి సూచన మేరకు వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే మక్తల్ ,కృష్ణ%ఒ% మాగనూర్ మండలాల్లోని వివిధ గ్రామాల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వేలాది సంఖ్యలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి దాదాపు కొన్ని వందల మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించడంతోపాటు కళ్ల అద్దాలు మందులు అందజేయడం జరిగిందని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు తెలిపారు. కంటి చూపు సమస్యలతో చాలా ఇబ్బందులకు గురయ్యే వారమని, కనీసం తమ అవసరాలు సైతం చేసుకోలేక ఇతరులపై ఆధారపడే స్థితిలో ఉన్న తమకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి శస్త్ర చికిత్సలు చేయించి తిరిగి తమకు కంటి చూపు పూర్వపు స్థితిలో తీసుకువచ్చి తమ కంటి సమస్యలను దూరం చేసిన రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి మరియు శ్రీహరన్న సేవాసమితి సభ్యులకు ప్రజలు ధన్యవాదాలు చెబుతున్నారు. రాబోయే రోజుల్లో వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో మరింత విస్తృతంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి నియోజక వర్గంలో ఎక్కడ కూడా కంటి సమస్యలు ఉన్నవారు లేకుండా ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటిచూపు అందించాలన్నదే తమ ధ్యేయమని వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి సభ్యులు చెబుతున్నారు. కార్యక్రమంలో వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్, మహమ్మద్ హుస్సాముద్దీన్ , మహమ్మద్ అఫ్రోజ్ , నరసింహ, వీరితోపాటు ఉట్కూర్ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్నేశ్వర్ రెడ్డి, కొక్కు లింగం, సూర్య ప్రకాశ్ రెడ్డి, బాల్ రెడ్డి , శివరామరాజు , ఎల్కోటి జనార్దన్ రెడ్డి యజ్ఞ దత్ , రఘు గౌడ్ , జగదీష్ గౌడ్ , మహమ్మద్ అర్షత్ , నరేష్ రామ్ రెడ్డి లయన్స్ హాస్పిటల్ వైద్య నిపుణులు ప్రమోద్, సత్యం గౌడ్, ఖాజా, మైనుద్దీన్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జీవన ఎరువులు ఎరువులు వాడండి




రసాయనిక ఎరువులు మానండి

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** రామచంద్రాపురం మండలంలోని పి. వి. పురం,సంజీవ రాయపురం, గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది,భూ రక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం చెందిన జిల్లా ఏరువాక కేంద్రం ,( డాట్ సెంటర్), చిత్తూరు కోఆర్డినేటర్ %ఒ% ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా. రామకృష్ణారావు, స్థానిక మండల వ్యవసాయ అధికారి, బి .మమత, రైతు సేవా కేంద్రం, వి. హెచ్. ఏ., జాహ్నవి, రైతు సాధికారిక సంస్థ, సౌందర్య, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ రక్షణ కార్యక్రమం"లో భాగంగా డాక్టర్ ఎ రామకృష్ణారావు మాట్లాడుతూ వరి పంటలో ప్రస్తుతం చేసిన యూరియా ఎకరానికి 105 కేజీలు, కానీ రైతులు యూరియా ను ఎకరానికి 300 కేజీలు వేస్తున్నారని అందువలన వరిలో పురుగులు, తెగుళ్ళు ఎక్కువగా ఆశించినంత స్థాయిలో దిగుబడులు బాగా తగ్గిపోతున్నాయని రైతులకు సూచించారు కాంప్లెక్స్ ఎరువులను కూడా రైతులు విచక్షణారహితంగా అన్ని పంటలకు వేస్తున్నారని, అందువలన సారవంతంగా ఉన్న భూములు అన్నీ నిస్సారమైపోతున్నాయని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా రైతులు రసాయనక ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు, పచ్చి రొట్ట పంటలు వేసుకోవాలని రైతులకు సూచించారు.రైతులు భూసార పరీక్షలు చేయించుకుని భూసార ఆధారిత ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు.రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవన ఎరువులు, పచ్చి రొట్ట పంటలు, పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా జీవ సంబంధమైన మందులు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.మండల వ్యవసాయ అధికారి బి . మాధవి మాట్లాడుతూ: అన్నదాత సుఖీభవ, పీ.ఎం. కిసాన్, ఈ పంట నమోదు బుకింగు,వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు పొలం పిలుస్తోంది కార్యక్రమం తర్వాత వేరుశనగ , మామిడి పంటను సందర్శన చేసి వరి, మామిడి పంటలో ఆశించే పురుగులు మరియు తెగుళ్ళ నివారణ గురించి డా. ఏ రామకృష్ణారావు రైతులకు తెలియజేశారు. రైతులకు పంటల సాగు సమస్యలపై ఈ క్రింది అధికారుల నెంబరును సంప్రదించాలని తెలిపారు బి. మమత మండల వ్యవసాయ అధికారి రామచంద్రాపురం మొబైల్: 8331057819 డా. ఎ.ఆర్.కె. రావు కోఆర్డినేటర్ &ప్రిన్సిపల్ సైంటిస్ట్ జిల్లా ఏరువాక కేంద్రం చిత్తూరు మొబైల్: 98660 21755

## తిరుపతిలో బీజేపీ నేత శ్రీనివాస్ మృతి



**నేటి సాక్షి, మెట్ పల్లి రూరల్:** మెట్ పల్లి మండలం వెంపేట్ గ్రామానికి చెందిన మారంపల్లి శ్రీనివాస్ (52)తిరుపతి లో గుండె పోటుతో మృతి. శ్రీనివాస్ తన మిత్రులతో కలిసి సోమవారం తిరుపతి దర్శనం కోసం బయలు దేరివెళ్లారు.రాత్రి కి తిరుపతికి చేరుకొని అక్కడే గది తీసుకోని ఉన్నారు. మంగళవారం వారి దర్శనం ఉండగా సోమవారం రాత్రి గుండె పోటు వచ్చి మృతి చెందినట్లు తెలిపారు. కాగా మృతుడు శ్రీనివాస్ బీజేపీలో కీలక నేతగా ఉంటూ న్యాయవాదిగా, రియల్ ఎస్టేట్ వ్యాపారిగా కూడా కొనసాగుతున్నాడు. శ్రీనివాస్ కు ఇద్దరు భార్యలు, ముగ్గురు పిల్లలు ఉన్నారు. శ్రీనివాస్ మృతి బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతితో గ్రామంలో విశద ఛాయలు అలుముకున్నాయి.

## భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ళ బాపు ) :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ జగిత్యాల జిల్లా జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పర్యటించి పంచాయతీ భవన నిర్మాణ పనులను మరియు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.జగిత్యాల రూరల్ మండలం కండ్లపెల్లి గ్రామంలోని మోడల్ స్కూల్ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈ జిఎస్) ద్వారా మంజూరైన అంగన్వాడీ కిచెన్ షెడ్ పనులను నాణ్యతగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంజనీరింగ్ పంచాయతీ అధికారి లక్ష్మణరావు, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ , ఎంపీడీవో రమాదేవి తహసీల్దార్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం జగిత్యాల చే జారీ చేయ-ఎనైనది .

## నార్సింగ్ మున్సిపాలిటీలో ఏసీబీ దాడులు

**4 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ టిపిఎస్ నార్సింగ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి మనిహారిక**



**నేటి సాక్షి రాజేంద్రనగర్ :**4 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా నార్సింగ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి మనిహారిక పట్టుబడ్డారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయం లో ఏసీబీ అధికారులు దాడులు చేస్తుండగా 4 లక్షలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ టౌన్ ప్లానింగ్ అధికారి మనిహారిక మంచిరేవుల లోని వినోద్ అనే వ్యక్తి చెందిన ప్లాట్ ఎల్ ఆర్ ఎస్ క్లియర్ చేయడానికి 10 లక్ష డిమాండ్ చేశారు. మంగళవారం నాడు మధ్యాహ్నం సమయంలో. నాలుగు లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఏసీబీ డి ఎస్ పి శ్రీధర్ ఆధ్వర్యంలో సోదాలు కొనసాగుతున్నాయి ఇంకా పూర్తి వరకు తెలియాల్సి ఉంది.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ళ బాపు ):** జగిత్యాల జిల్లా లో ఈనెల 13 వ తేదిన జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి తేదీ: 13-09-2025 నాడు జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీపడ దగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులలో, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టీ కేసులు మరియు ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు. రాజీ మార్గం రాజ మార్గమని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని సమయాన్ని ,డబ్బులను వృధా చేసుకోవద్దని, జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# నేటి సాక్షి కథనానికి స్పందన

**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** కరీంనగర్ టెలికాం జనరల్ మేనేజర్ పొన్నం అజయ్ కుమార్ డి ఈ వెంకటేశ్వర్లు మంగళవారం నేటి సాక్షి కథనానికి స్పందించి త్వరలో గన్నేరువరం మండల కేంద్రంలో 4జి అందించడం జరుగుతుందని నేటి సాక్షి విలేఖరికి తెలిపారు


నేటి సాక్షి
TGTEL/25/A0100 | NETI SAKSHI

బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మించారు 4 జి కనెక్షన్ మరిచారు

**నేటి సాక్షి, గన్నేరువరం,(బుర్ర అంజయ్య గౌడ్) :** భారత్ సంచార నిగం లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) సెల్ వినియోగదారులకు మెరుగైన సేవలంది సేవలందించడంలో నిర్లక్ష్యం చూపుతుంది మండలంలో 17 గ్రామాలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో గన్నేరువరం మండల కేంద్రంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్

# యూరియా కోసం రైతులు గంటల తరబడి నిరీక్షణ....



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 9 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో మంగళవారం మరికల్ రైతు వేదిక కార్యాలయం వద్ద యూరియా కోసం రైతుల నిరీక్షణ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. మరికల్ మండలంలోని పెద్ద చింతకుంట, తీలేరు, ఇబ్రహీంపట్నం, పూసల్పాడు, రాకోండా, ఎల్లిగండ్ల, పసుపుల, అప్పంపల్లి, పల్లె గడ్డ, మాధవర%శీ% తదితర గ్రామాలకు చెందిన రైతులు కోసం నిరీక్షణ చేయవలసిన పరిస్థితి దాపరించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి సకాలంలో రైతులకు యూరియా అందే విధంగా చర్యలు తీసుకోవాలని మరికల్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కరించండి



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 9 :** నారాయణపేట జిల్లాలోని మక్తల్ ప్రభుత్వాసుపత్రిలో నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. ఆసుపత్రి ప్రాంగణంలో దాతలు కట్టించిన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారి పేషెంట్లు వారి బంధువులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయమై 20 రోజుల క్రితం వచ్చిన అడిషనల్ కలెక్టర్కు విన్నవించగా ట్యాంక్ సమస్య పరిష్కరించి మంచినీరు అందుబాటులో ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. కానీ అది నెరవేరలేదు. ప్రధాన ఇబ్బంది టాయిలెట్స్. మరుగుదొడ్లు లేక ఆసుపత్రి ప్రాంగణం దుర్భరంగా తయారైంది. స్థానికులు అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా నూతన ఆస్పత్రి అవుతుంది కాబట్టి ఈ ఆస్పత్రిలో సమస్యలు తీర్చలేము అనే మాట చెబుతున్నారు. పెద్ద సమస్యలను పక్కన పెడితే అత్యవసరమైన టాయిలెట్స్ మంచినీరు ఇలాంటి సమస్యల్ని కూడా తీర్చడం లేదు. కొత్త ఆసుపత్రి కావడానికి మరో సంవత్సరము పట్టొచ్చు. అప్పటిదాకా ఈ సమస్యలు ఇలానే ఉండాల అని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన క్రీడాకారులు.




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ పూరేళ్ళ బాపు :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మంగళవారం జిల్లా కేంద్రానికి చెందిన పలువురు క్రికెట్ క్రీడాకారులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో సెప్టెంబర్ 21 నుండి 28 వరకు నిర్వహించే జగిత్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోస్టర్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జగిత్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యాకుబొద్దీన్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 9 :** పేట జిల్లాలోని జాజాపూర్ గ్రామంలో మంగళవారము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ప్రజా కవి కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న"గా సుపరిచితులు. అతను తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. అతను రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణజీవిత చలనశీలి కాళోజీ. పుట్టుక,చావులుకాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహా నీయుడు, వైతాళికుడు కాళోజీ. నిజాం దమన నీతికి, నిరం కుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తనకలంఎత్తాడు. అతను స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వంతెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించింది. వరంగల్ లో నెలకొన్న ఆరోగ్య విశ్వవిద్యాలయానికి అతని పేరు పెట్టబడింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ మధుసూదన్ రావు భాను ప్రకాష్ లక్ష్మణ్ మంగళ శశిరేఖ నిర్మల శిరీష ప్రతాప్ నర్సింలు నరసింహ మరియు మాణిక్యప్ప విద్యార్థులు పాల్గొన్నారు.

# నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

- పలు వార్డులలో డ్రైనేజ్ పూడిక తీతివేత
- బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బాపట్ల పట్టణంలో నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డుల నందు మునిసిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. పారిశుద్ధ్యం మరియు త్రాగునీటి సరఫరా పై సంబంధిత అధికారులతో చర్చించారు. పట్టణంలో త్రాగునీటి సరఫరా విషయమై మునిసిపల్ ఇంజనీర్ వారితో మాట్లాడారు దిగువ ప్రాంతాలైన కారుమూరి హనుమంతరావు కాలనీ, గంగపుత్ర కాలనీ, బేతనీ కాలనీలకు తక్కువ ప్రెషర్ తో ఉండడం వలన సరఫరా లో అంతరాయం జరుగుతుందని ఆ ప్రాంత వాసులు కమిషనర్ కి తెలిపిన మీదట నీటి ప్రెషర్ పెంచి నీటి సరఫరా కు ఇబ్బందులు లేకుండా చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. పారిశుద్ధ్యం విషయమై శానిటరీ ఇన్స్పెక్టర్లతో మాట్లాడారు , వార్డుల నందు ప్రతిరోజు చేపడుతున్న పనులను గురించి ఆరా తీశారు. ప్రధాన వీధుల నందు అంతర్గత రోడ్ల నందు ఎక్కడ కూడా చెత్త నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ప్రస్తుతం అధికంగా నమోదు అవుతున్న జ్వరాల దృష్ట్యా దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వార్డుల నందు ఫాగింగ్ విషయంమై ప్రత్యేకంగా తయారుచేసిన షెడ్యూల్ ప్రకారం ఫాగింగ్ విధిగా చేపట్టాలన్నారు. తడి చెత్త,పొడి చెత్త, మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తర్వాత మాత్రమే గృహ యజమానుల వద్దనుండి సేకరించాలని పారిశుధ్య కార్మికులకు సూచనలు చేశారు. ఆంజనేయ స్వామి గుడి వెనుక రోడ్డు నందు చేస్తున్న డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. జి.బి.సి. రోడ్డు నందు పారిశుధ్య పనులను నిర్వహిస్తున్న కార్మికులతో నేరుగా మాట్లాడారు, వార్డులలో చేపడుతున్న పనులను గురించి నేరుగా కార్మికులనే అడిగి వివరాలు తెలుసుకున్నారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగారు. అనంతరం సూర్యలంక రోడ్డు లోని అన్న క్యాంటీన్ ను పరిశీలించిన ఆయన ఆహార పదార్థాల నాణ్యతను గురించి అక్కడికి వచ్చిన ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు,క్యాంటీన్ సిబ్బందితో మాట్లాడుతూ స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉంచాలని క్యాంటీన్ పరిసరాలను ఎప్పుడూ కూడా శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ యస్.యస్. యస్. అర్ కృష్ణా రెడ్డి,శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్,కరుణా, పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు



- "రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు"
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ

**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 9:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టమైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే ఉన్నాం. పేదలకు అండగా నిలవడం మా ప్రభుత్వ ధ్యేయం. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం పాలేరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకన్‌గూడెం గ్రామంలో రూ. 20 లక్షలతో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. నర్సింహులగూడెం గ్రామంలో రూ. 1.33 కోట్లతో కిష్టాపురం -నర్సింహులగూడెం పీఆర్ రోడ్డుకు, కిష్టాపురం గ్రామంలో రూ. 1.61 కోట్లతో కిష్టాపురం-పోచారం పీఆర్ రోడ్డుకు, రూ. 2.40 కోట్లతో కిష్టాపురం-ముత్యాలగూడెం పీఆర్ రోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. జుజ్జులరావుపేటలో రూ. 88 లక్షలతో జుజ్జులరావుపేట ఆర్ అండ్ బి రోడ్డును మల్లాయిగూడెం పీఆర్ రోడ్డుతో కలిపే బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కూసుమంచి జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశించారు. కూసుమంచి తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాండ్ బజార్‌ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు తక్కువ ధరకే ఒక టన్ను గోదావరి ఇసుకను రూ. 1100కు, ఇతర అవసరాలకు టన్ను రూ. 1300కు అందుబాటులో ఉంచాం అని మంత్రి తెలిపారు. అనంతరం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నేలకొండపల్లి మండలానికి చెందిన 42, ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 82 మొత్తం 124 మందికి కాటమయ్య రక్షక కిట్లు పంపిణీ చేశారు. కూసుమంచి మండలానికి చెందిన 18 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిది లక్షల 15 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పేదలపై భారాలు మోపింది. పేదలకు ఇళ్లు కడితే కమిషన్లు రావని వదిలేసింది. కానీ వేల కోట్లు దండుకోవచ్చని కాళేశ్వరం ప్రాజెక్టును అతి తక్కువ ఖర్చుతో కట్టారు. ప్రస్తుత ఇందిరమ్మ ప్రభుత్వం మాత్రం భిన్నంగా పేదల కోసం నిజాయితీగా పనిచేస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం" అని గుర్తు చేశారు. ఇల్లు అవసరమైన ప్రతి అర్హుడి కల నెరవేర్చే వరకు ప్రభుత్వం వెనుకడుగు వేయదని పొంగులేటి భరోసా ఇచ్చారు.

# చిన్నారులకు పీఎస్ఆర్ ట్రస్ట్ ఉచిత షూస్ పంపిణీ

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు సేవా కార్యక్రమానికి శ్రీకారం



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 9 :**పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కళకళలాడారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ ..మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడు. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయి. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేకత". తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంలో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
10 సెప్టెంబర్2025



# ఆత్మహత్యల ముప్పు - నివారణే మార్గం!



- **అవగాహనతోనే ప్రాణరక్షణ సాధ్యం - వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు: ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం సందర్భంగా ది అపోలో యూనివర్శిటీ పరిధిలోని అపోలో వెల్‌బీయింగ్ సెంటర్, సైకాలజీ విభాగం సంయుక్తంగా, అడ్వాన్స్‌డ్ సైకాలజికల్ అసోసియేషన్ (ఎపిఎ ..ఇండియా) సహకారంతో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి వైస్ ఛాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ – “ఆత్మహత్యలు ఒక్క క్షణంలో జరుగుతాయి. కానీ వాటి వెనుక అంతర్గత పోరాటం ఉంటుంది. వ్యక్తులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడులు మనకు అంతుచిక్కవు. ఇది నిజంగా ఒక రియల్ ట్రాజడీ. ఇలాంటి సందర్భాల్లో హెల్ప్‌లైన్ సపోర్ట్ తీసుకోవడం చాలా అవసరం. సమాజంలో సపోర్ట్ సిస్టమ్ మరింత విస్తరించాలి. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు విద్యార్థులు, సమాజం జీవితాన్ని సానుకూల దిశలో తీసుకెళ్తాయి” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోస్టర్ మేకింగ్ పోటీకి విశేష స్పందన లభించింది. అరవైమందికి పైగా విద్యార్థులు పాల్గొని, హృదయాలను హత్తుకునేలా తమ ఆలోచనలను చిత్రాల ద్వారా వ్యక్తపరిచారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు వీసీ డాక్టర్ హెచ్. వినోద్ భట్ బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు జడ్జ్‌లుగా తిరుపతి ఎస్వీ యూనిర్శిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ సాముయిల్లా, శ్రీ పద్మావతి మహిళా యూనిర్శిటీ ప్రొఫెసర్ కె. ఉమారాణి, ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ ప్రొఫెసర్ డాక్టర్ అజ్మల్ భాషా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా హైదరాబాద్ యశోధ హాస్పిటల్ రిహాబిలిటేషన్ సైకాలజిస్టు డాక్టర్ గంగాధర్‌రెడ్డి, అపోలో యూనివర్శిటీ డీన్లు డాక్టర్ భాస్కర్‌రెడ్డి, డా. రామయ్య ఇటుమల్ల, డా. జగదీషన్, ఏఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డా. రమ్యా రమకృష్ణన్, ఫ్యాకల్టీ కో–ఆర్డినేటర్ డాక్టర్ హసీనా, డాక్టర్ పి. సుధా, సీనియర్ ఫ్యాకల్టీ డా. భాస్కర్‌నాయుడు, డాక్టర్ కోదండన్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన కాళోజి కలం

**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 9:** నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన కలం కాళోజి కలమని అన్యాయం ఎక్కడుంటే అక్కడ తానై ప్రజల పక్షాన నిలిచి కాళోజి ప్రజలను చైతన్యవంతం చేశారని మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలిశెట్టి బిక్షపతి అన్నారు. మంగళవారం కాళోజి నారాయణరావు 111వ జయంతి పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుడిపాటి కోటయ్య మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయాన్ని ఎదిరిస్తేనే నా గొడవకు ముక్తి ప్రాప్తి, అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడని అంటూ నిజాం నిరంకుశ పాలనలో తెలంగాణ స్త్రీలు ఎదుర్కొన్న కష్టాలను చూసి చలించిపోయినటువంటికాళోజి మన కొంపలార్చిన–మన స్త్రీల చెరచిన మన పిల్లల చంపి–మనల బంధించిన మానవాదములను మండలాధీశులను మరచి పోకుండా గుర్తుంచుకోవాలి కసి ఆరిపోకుండా బుస కొట్టుచుండాలే కాలంబు రాగానే కాటేసి తీరాలి అంటూ నిజాం నిరంకుశ పాలనపై దిక్కారస్వరాన్ని వినిపించినటువంటి కవి అని భాష గురించి మాట్లాడుతూ భాష




రెండు తీర్లు ఒకటి బడి పలుకుల భాష రెండవది పలుకుబడుల భాష ప్రజలకు కావాల్సింది పలుకుబడుల భాష అని అందులోనే వారి జీవితం ఉందని చెప్పిన కవి పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిదని చెప్పి తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేశాడని అన్నారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి,శ్రీనివాస రెడ్డి, జలరాం, చంద్రకళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలో జరిగిన అవినీతి పై విచారణ జరపాలి



- **చేనేత జోలి శాఖ జాయింట్ డైరెక్టర్ కలిసిన సిపిఐ జిల్లా నాయకులు కే.చెంచే నారాయణ**

**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 9:** చేనేత భవన్ జోలి శాఖ జాయింట్ డైరెక్టర్ గారిని కలిసి సొసైటీలో జరిగిన అవినీతి పై విచారణ జరపాలని జెడి గారిని సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ పార్టీ టి యు సి ఐ జిల్లా నాయకుడు కెంచే నారాయణ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు ఎం కాలేశ్వర్ కలిసే మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో ఉన్న హెచ్ డబ్ల్యూ సి ఎస్ సొసైటీలో 4267 మంది చేనేత కార్మికులతో సొసైటీ ఏర్పడడం జరిగింది ఇప్పుడు 72 మంది కార్మికుల మొత్తం మంది కార్మికులకు సొసైటీలో సభ్యత్వం ఇవ్వాలని అదేవిధంగా గాంధీనగర్ 100 మందికి సభ్యత్వం తీసుకొని ఇండ్ల రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని మెమరండం లో పేర్కొనడం జరిగింది ఇందులో 2009 నుండి 2024 వరకు జిల్లా సహ కారా కార్యాలయము సమాచారం చట్టం ద్వారా తీసుకోవడం జరిగింది అందులో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి 12 సంవత్సరాల్లో దాదాపు సొసైటీ ద్వారా కార్మికులకు ఒక్క మొగ్గము సరుకులు ఇవ్వకుండా దాదాపు 72 చేనేత కార్మికులకు ఉపాధి కల్పించకుండా 12 బాగా లావాదేవీలుసంవత్సరాల్లో జమ ఖర్చులు కాటన్ చీరలు సిల్క్ చీరలు యార్న్ కొనుగోలు చేసినట్టు అమ్మినట్టు 29 కోట్లు 18 లక్షల 46వేల 958 రూపాయల లావాదేవీలు జరిగినట్టు ఉన్నది పట్టణంలో చేనేత కార్మికులకు 60 నుండి 80 మొగ్గలు హ్యాండ్లూమ్ ఉన్నాయి కార్మికులకు త్రిఫ్ట్ పండు జిఓ టాకింగ్ ద్వారా ప్రధాన కార్మికునికి 1200 రూపాయలు జమ చేయాలి అనుబంధ కార్మికునికి 600 రూపాయలు జమ చేయాలి అని గతంలో మార్చ్ ఒకటి తారీఖున చేనేత అధికారి ఏడి గారు ఒక ప్రకటనలో తెలపడం జరిగింది కానీ ప్రధాన కార్మికునికి 1200 చేయడం జరిగింది అనుబంధ కార్మికునికి 600 చేయకుండా వేరే వ్యక్తులపై త్రిఫ్ట్ పండు చేయడం జరిగింది నిజమైన కార్మికులకు అన్యాయం జరిగింది న్యాయం జరగాలని కోరినాం ఈ సమస్య పైన విచారణ జరిపి కార్మికులకు న్యాయం జరపాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తూ ఈ అవినీతిపై సమగ్ర విచారణ వెంటనే చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది.

# యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

**బాపట్ల జిల్లా అధ్యక్షులు మేరుగ నాగార్జున**

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** రైతులకు యూరియా అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని బాపట్ల జిల్లా అధ్యక్షులు మెరుగు నాగార్జున అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న రైతులకు యూరియా కొరత పై వైయస్సార్సీపి పార్టీ చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమంలో భాగంగా బాపట్లలో జిల్లా అధ్యక్షులు మెరుగు నాగర్జున వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో బాపట్లలో అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు రైతులు భారీ ఎత్తున పాల్గొని నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం బాపట్ల పార్టీ కార్యాలయం నుంచి ప్రారంభించి , జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ఆర్ డి ఓ కార్యాలయం నిరహించారు. తదుపరి ఆర్డీఓ కి రైతుల తరుపున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వరి సాగు జరుగుతుంటే రైతులకు అవసరమైన యూరియా అందించటంలో ఈ టిడిపి ప్రభుత్వం విఫలం అయింది. తెలుగుదేశం వాళ్ళ ఇళ్లల్లో యూరియా బస్తాలు నిల్వ ఉంటున్నాయి,




యూరియా కావాలంటే తెలుగుదేశం పార్టీ వాడి ఇంటికి వెళ్లి చేతులు కట్టుకొని అడుక్కోవలసిన దుస్థితి ఈ రోజు రైతులకి ఏర్పడింది. అవసరమైన చోట కాకుండా అవసరం లేని చోట్ల యూరియా బస్తాల నిల్వలు ఉంటున్నాయి, ఆ ఊరికి ఈ ఊరికి తగాదాలు పెట్టే కార్యక్రమం చేస్తుంది టిడిపి ప్రభుత్వం గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసిన సమయంలో రైతులకు నాట్లు వేసినప్పటి నుంచి కోత కోసి ధాన్యాన్ని అమ్ముకునే వరకు రైతులకు వైసిపి ప్రభుత్వం అండదండలుగా ఉంది, కానీ అటువంటి పరిస్థితి ఈ తెలుగుదేశం ప్రభుత్వంలో కనబడుటలేదా,రైతుల కోసం ఇటువంటి ధర్నాలు కాదు అవసరమైతే ఎంటువంటి నిరసన కార్యక్రమాలు చేయడానికి అయినా వెనకాడేది లేదు అని శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కోన రఘుపతి ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వాన్ని హెచ్చరించారూ. ఈ నిరసన కార్యక్రమం బాపట్ల జిల్లా వైసీపీ పార్టీనాయకులు,నేతలు,కార్యకర్తలు, అభిమానులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# గ్రూప్-1 పై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు.

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.**



**నేటి సాక్షి వికారాబాద్ :** రాష్టం లో గ్రూప్–1 పరీక్షల కేసులో మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని టీజీపీస్సీ ని హైకోర్టు ఆదేశించడం తో నిరుద్యోగ యువతకు న్యాయం జరిగింది. ఎన్నో అవకతవకలతో పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కాంగ్రెస్ సర్కార్, రేవంత్ రెడ్డి కి హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిది. అయ్యా రేవంత్ రెడ్డి.. కెసిఆర్ మీద, బి ఆర్ ఎస్ పార్టీ మీద విమర్శలు చేయడం పైన ఉన్న శ్రద్ధ కొంచమైనా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి నిర్వహించాల్సిన పరీక్షల పైన పెడితే బాగుంటుంది. ఇకనైనా విద్యార్థులకు, నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పి, హైకోర్టు ఆదేశాల ప్రకారం ఇచ్చిన గడువు లోపు రీ–వాల్యుయేషన్ లేదా రీ–మెయిన్స్ పరీక్ష నిర్వహించి, విద్యార్థుల గందరగోళానికి తెరదించాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

# కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన సేవ

**బాపట్ల జనసేన నాయకులు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** మానవసేవే మాధవసేవ కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న ఆనందం మరి ఎందులో ఉండదని బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ అన్నారు. బాపట్ల పట్టణం 19వ వార్డు మార్కెట్ నివాసి నాగూర్, కుటుంబానికి జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఆదేశాల మేరకు జనసేన నాయకులు పసుపులేటి మహేష్, విజయరావు నరేష్, సాంబ సతీష్ ఎస్.కె ఆసియా కు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల నియోజకవర్గంలో జనసేన నాయకులు విన్నకోట సురేష్, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుంటారని అందుకోసం ఆయన స్వచ్ఛందంగా తన సొంత డబ్బుతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అఖండ ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి వృద్ధులకు చిన్నారులకు అగ్ని బాధితులకు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అలాగే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఫౌండేషన్ తరపు నుంచి వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆయనను జనసేన నాయకులు అభినందిస్తూ ఆయన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో అఖండ పౌండేషన్ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఇమ్మడిశెట్టి అలివేలు మంగమ్మ చిత్రపటానికి ఘన నివాళులు

**తాండ్ర సాంబశివరావు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బాపట్ల పట్టణం 24 వ వార్డు కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు మాతృమూర్తి స్వర్గీయ అలివేలు మంగమ్మ గారి సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు నివాళులు అర్పించారు. వారిలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, సీనియర్ టీడీపీ నాయకులు చాపల సుబ్రహ్మణ్యం, ఇమ్మడిశెట్టి విశ్వనాథ్, ములిపిరి నాగరాజు, మిరియాల సుబ్బారావు పిన్నిబోయిన నాగరాజు, బొడ్డు అంకిరెడ్డి, శ్రీనివాసరావు మొదలగు వారు పాల్గొన్నారు.

# కాళోజీ జయంతి వేడుకలు




**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** మండల కేంద్రము లోని తహాశీల్దార్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భం గా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు భాషకు కాళోజీ సేవలు కొనియాడారు. తహశీల్దార్ నరేందర్, ఆర్ ఐ లు ప్రవీణ్, రఘు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి,అనిల్,సజయ్, బాలరాజు,అంజి రామకృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డుపై నిత్యం పారుతున్న మురికి నీరు

- మా బాధ జర పట్టించుకోండి కార్యదర్శి గారు
- పలుమార్లు చెప్పిన పట్టించుకోని అధికారులు. నేటి సాక్షి కి ఆశ్రయించిన బాధితులు



**నేటి సాక్షి కోదాడ (అనంతగిరి) :** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గల 3,4వ వార్డుల్లో కొన్ని నెలలుగా డ్రైనేజీ నీళ్లు సిసి రోడ్డుపై ప్రవహిస్తూ రోడ్డు అంతా పాకురు పట్టి ప్రమాదకరంగా మారిందని స్థానికులు, చిన్నపిల్లలు, వృద్ధులు, వాహనదారులు రోడ్డుపై జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు స్థానికులు కార్యదర్శి నరేష్ ను రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీటిని, డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. వర్షాకాలం చిన్నపాటి పంట కాలవను తలపిస్తుందని తద్వారా రాకపోగాలకు అంతరం ఏర్పడడం కాకుండా మురుగునీరు రోడ్డుపై పారడంతో ఆరోగ్య సమస్యలు తలెతుతున్నాయని వారు. వార్డుల్లో స్థానికులకు ఈ మురికి దుర్వాసనతో ప్రతి ఇంటికి జ్వరాల బారిన పడ్డారని ఇట్టి విషయంపై స్థానిక కార్యదర్శికి అనేకమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని వారు ఆరోపించారు. కొందరు మిషన్ భగీరథ తోపాటు గ్రామపంచాయతీ నీటిని నల్లాలను కట్టివేయకుండా రోడ్డుపైకి వదల తో పాటు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఈ సమస్య తలె త్తుతున్నప్పటికీ పరిష్కరించడంలో గ్రామపంచాయతీ వారి విఫ్లమయ్యారని దీని ద్వారా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు ఈ విషయంపై చొరవ చూపి తక్షణమే సమస్యకు పరిష్కారాన్ని చూపించాలని వారు కోరుతున్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి నగరంలోని గాంధీభవన్ పరిసరాలతో పాటు, అలిపిరి ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఉదయం పరిశీలించారు. గాంధీభవన్ లో బోరు మరమ్మతులు చేయించాలని, పారిశుద్ధ్యం మెరుగ్గా చేయించాలని భవన్ సభ్యులు కోరారు. కాలువల్లో చెత్త లేకుండా తొలగించాలని, బోరు మరమ్మతులు చేసి, మురుగునీరు వెళ్ళే పైపులైన్ బాగు చేయాలని అధికారులను ఆదేశించారు. అలిపిరి పరిసర ప్రాంతాల్లో ఉన్న దుకాణాల వారు చెత్త చెదారం రోడ్ల పక్కన వేయకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. కమిషనర్ వెంట డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, రేవతి, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డి.ఈలు మధు, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# పోలీస్ శాఖ వారికి సన్మానం




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరేళ్ళ బాపు ):** గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలో రెండు రోజుల పాటు జరిగిన గణేష్ నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పించిన పోలీస్ శాఖకు గణేష్ ఉత్సవ సమితి విశ్వహిందూ పరిషత్ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గారికి , డిఎస్పి రఘు చందర్ గారిని మరియు పట్టణం సి ఐ కరుణాకర్ గారికి , పట్టణ ఎస్ ఐ కుమారస్వామి, రాజుకిరణ్, సుప్రియ, మల్లేశం గార్లకు సన్మానం చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు బోయిని పద్మాకర్ , అధ్యక్షుడు జిట్టవేణి అరుణ్ కుమార్ , కార్యదర్శి పరంధం , VHP జిల్లా కోశాధికారి రాములు, VHp జిల్లా సహ కార్యదర్శి సంతోష్ , భజరంగ్ దళ్ టౌన్ కన్వీనర్ పాదం మహేందర్ , ఉత్సవ సమితీ సభ్యులు , లింగంపేట శ్రీనివాస్, యాంకర్ సుధాకర్, ఠాగూర్ కిషోర్ సింగ్, అరవ లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు

# జోగు బాలయ్య చిత్రపటానికి ఘన నివాళులు

**మాజీ ఎమ్మెల్యే ఎస్. ఆర్**



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 9 :** నారాయణపేట నియోజకవర్గంలో మరికల్ మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ జోగు రామస్వామి గారి సోదరుడు జోగు బాలయ్య గారు ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. వారి ఇంటికి మంగళవారం వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్నిచ్చిన గౌరవ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు . యస్. రాజేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, మండల నాయకులు సంపత్ కుమార్, వీర బసంత్ కుమార్, మండల మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్ , మాజీ పేట జిల్లా జడ్పీవై చైర్మన్ సురేఖ, అనిమిరెడ్డి, అశోక్ కుమార్, పసుపుల నరసింహారెడ్డి, పసుపుల నర్సింహా గౌడ్, బాలకృష్ణ, సీమ మాసన్న, పెంట మీద నర్సింలు, సురిటి చంద్రశేఖర్, మురళీధర్ రెడ్డి, హచ్చు శ్రీనివాసులు,,మండల సీనియర్ నాయకులు, యువ నాయకులు, గండి బాలరాజు, కుందేటి వెంకటయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లంబా"డీ"ల ఆత్మగౌరవ సభ విజయవంతం



- కాకతీయ యూనివర్సిటీ గిరిజన నాయకుడు తిరుపతి నాయక్.

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** రాష్ట్రంలో లంబాడీలను ఎస్టీలు కాదని తెల్లం వెంకట్రావు, సోయం బాపూరావు చేస్తున్నటువంటి ఆరోపణల పైన మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో లంబాడీల ఆత్మగౌరవ మహా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో కాకతీయ యూనివర్సిటీ గిరిజన నాయకుడు తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో లంబాడి విద్యార్థులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ... తెలంగాణలో తమ ఆత్మగౌరవం దెబ్బతీసే విధంగా ఆదివాసీ నాయకులు ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నాడు. తెలంగాణలో లంబాడీలను రాజ్యాంగబద్ధంగానే ఎస్టీ జాబితాలో చేర్చడం జరిగిందని, కొందరు కావాలని రాజకీయ పబ్బం గడపడానికే సోదరులైన ఆదివాసులకు గిరిజనులకు మధ్య చిచ్చు పెడుతున్నారని ఇప్పటికైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానేసి సరైన అవగాహనతో మాట్లాడాలని లేనిపక్షంలో తెల్ల వెంకటరావు, సోయం బాపూరావు మీద దాడి తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ లంబాడి విద్యార్థులు నాయకులు సూర్య నాయక్, యాదగిరి నాయక్, బానోత్ బాలాజీ నాయక్,బానోత్ ప్రసాద్,మాలోత్ రాంబాబు,భూక్య సంతోష్, ప్రవీణ్, సందీప్,సునీల్, చరణ్, ఆలోజీ,నవ్య ధరవత్, జానకి రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# చవితి వేడుకల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు

**కమిషనర్ ఎన్.మౌర్య**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** నగరంలో వినాయక చవితి వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అభినందనలు తెలిపారు. చవితి వేడుకల విజయవంతానికి కృషి చేసిన అన్ని విభాగాల అధికారులు, నిమజ్జన కమిటీ తో మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చవితి వేడుకలలో ఎటువంటి ఇబ్బందులూ లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేశారని తెలిపారు. ఈ సంవత్సరం జరిగిన వేడుకల్లో జరిగిన తప్పుఒప్పులను బేరీజు వేసుకుని రానున్న సంవత్సరం అవి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. వినాయక సాగర్ లో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా అందరూ కలసి కట్టుగా విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. నిమజ్జన కమిటీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక కార్యాలయం కేటాయించాలని సామంచి శ్రీనివాస్ కోరారు. అనంతరం వినాయకుని చిత్రపటాలతో సన్మానించారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, స్టేట్ ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఏ ఎస్పీ రవి మనోహర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ , మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డీసీపీ ఖాన్, డీఎస్పీ భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, తహసీల్దార్ సురేష్ బాబు, నిమజ్జన కమిటీ నాయకులు గుండాల గోపి, టిటిడి, ఫైర్, ఫిషరీస్, హార్టికల్చర్, తదితర విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి ప్రజావాణి



- పలువురి సమస్యలను ఓపికగా విన్న మంత్రి..
- అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు..
- బాధితులకు ధైర్యం చెపుతూ ..నవ్వులు పూయించారు.

**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 9 :** మంత్రి అంటే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలా ఉండాలి అంటున్నారు పాలేరు నియోజకవర్గ ప్రజలు.. మంత్రి పొంగులేటికి ఎవరు ఎదురు పడిన అక్కా బాగున్నావా.. చెల్లి బాగున్నావా.. అన్న బాగున్నావా అంటూ కుశల ప్రశ్నలతో ఆప్యాయత చూపిస్తాడు.. ఇది తొలినాళ్ళ నుండే ఆయన నైజం అంటారు దగ్గర నుండి చూసిన వారు.. అదే ప్రజలకు కష్టాలు వచ్చిన అంతే వేగంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తారు.. మంగళవారం కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనంతరం మండల కేంద్రంలోనీ తన క్యాంప్ కార్యాలయంకు వచ్చారు.. తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం వివిధ సమస్యలతో క్యాంపు కార్యాలయంకు వచ్చిన బాధితులతో నేరుగా వారి సమస్యలను చాలా ఓపికగా విని వారి సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వ్యక్తిగత సమస్యతో వచ్చిన ఓ యువకుడు తన బాధను మంత్రి పొంగులేటికి చెపుతూ ఆవేదన చెందాడు (కన్నీటి పెట్టుకున్నాడు) . వెంటనే మంత్రి పొంగులేటి ఆ యువకుడిని దగ్గరగా తీసుకుని ధైర్యం చెప్పి సమస్య తీరుతుందనీ ,కన్నీళ్లు పెట్టుకోకు అని యువకుడిని మంత్రి పొంగులేటి ఒకింత బ్రతిమిలాడాడు.. ఇది చూస్తున్న అందరికీ మంత్రి పొంగులేటి కి ఇంత ఓపికనా అంటూ ఆశ్చర్య వ్యక్తం చేయటం వారి వంతైంది.. అలాగే ఓ గ్రామానికి చెందిన వృద్ధుడు తన కుమారుడు తనను కొడుతున్నాడు అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి చెప్పగా మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు.. తండ్రిని కొడుకు కొట్టడం ఏమిటి.? వెంటనే కుమారుడిని పిలిపించి మాట్లాడమంటూ ఎస్ఐ నాగరాజు కు ఆదేశాలు ఇచ్చారు. ఇద్దరు విద్యార్థులు వివిధ కళాశాలలో చదువుకుంటున్న వారికి కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాయని మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకురాగా విషయం పై అధికారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. ఇలా ఒక్కరా ఇద్దరా ఎంత మంది వచ్చినా ఓపికతో సమస్యలను విని వారి బాధలను వ్యక్తిగతంగా తీసుకున్న తీరుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై ప్రశంసలు వస్తున్నాయి. మంత్రిగా అధికారిక కార్యక్రమాల్లో ఎంతో బిజీగా ఉన్న మండల ప్రజలకు వ్యక్తిగత సమస్యలు కూడా పరిష్కారం అయ్యేలా చొరవ అభినందనీయం అని ప్రజలు చర్చించుకుంటున్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
10 సెప్టెంబర్2025


# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు



**నేటి సాక్షి,నారాయణపేట :**నారాయణ పేట జిల్లా లోని నూరు గ్రామంలో నిరుపేదలను 19 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అందజేయడం జరిగిందని మరికల్ మండల ఎంపీడీవో కొండన్న తెలిపారు.తెలంగాణ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారు చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమం ద్వారా నిరుపేదలకు 5 లక్షలకే ఇల్లు అందిస్తున్న విషయం అందరికి తెలిసిందే. కాగా చిత్తనూర్ గ్రామంలోని అత్యంత నిరుపేదలను ఏంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లకు సంబందించిన ప్రొసీడింగ్ పేపర్స్ ను మండల ఎంపీడీఓ కొండన్న గ్రామ సెక్రిటరీ కృష్ణ రెడ్డి గారి సమక్షంలో 19 మంది లబ్ధిదారులకు అందిచడం జరిగింది. ప్రొసీడింగ్ పేపర్ అందుకున్న లబ్ది దారులు గత కొన్ని సంవత్సరాలనుండి ఉండటానికి గూడు లేక చాలా ఇబ్బంది పడ్డామని మా బాధని చూసి మమల్ని ఆదుకొని ఎన్నికల సమయలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు సహాయం అందించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు మక్తల్ శాసనసభ్యులు పశు సంవర్ధక శాఖ మంత్రి ఐనటువంటి వాకిటి శ్రీహరి గారికి రుణపడి ఉంటాం అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల అధ్యక్షులు బిసం చెన్నయ్య సాగర్ గారు జిల్లా జనరల్ సెక్రిటర్ నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డిగారు నారాయణ పేట జిల్లా ఓబీసీ చెర్మన్ గొల్ల కృష్ణయ్య గారు సూర్య మోహన్ రెడ్డి వివేక్ రెడ్డి కృష్ణ రెడ్డి అంజి రెడ్డి మొగులయ్య గ్రామస్తులు హరీష్ రెడ్డి మురళి యాదవ్ వాకిటి చింతలయ్య పటేల్ నరేందర్ రెడ్డి నర్సిములు బాలకృష్ణ విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోడెల పంపిణీ కోసం ఆన్లైన్ లో ధరఖాస్తుల స్వీకరణ..!

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..
- అవసరమైన ధృవీకరణ పత్రాలు వెంట తీసుకురావాలి
- కోడెల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న రైతులు రావాలి



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : ( కోక్కుల వంశీ ) :** ఈ నెల 14వ తేదీన ఆదివారం ఉదయం 09.00 గంటలకు వేములవాడ తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలను పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు ఆన్లైన్లో జిల్లా వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకున్న రైతులు ధృవీకరణ పత్రాలతో రావాలని సూచించారు. అర్హులైన ఉమ్మడి కరీంనగర్, పరిసర జిల్లాలని చిన్న, సన్నకారు రైతులకు మాత్రమే జియో ట్యాగింగ్ కలిగి ఉన్న కోడెలను పంపిణీ చేయనున్నామని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ కార్డ్ మొదలగు సంబంధిత ధ్రువ పత్రాలతో ఈ వెబ్సైట్ https://rajannasircilla.telangana.gov.in లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. జియో ట్యాగింగ్, వెబ్సైట్ లో రైతుల వివరాలు నమోదు చేయడంతో కోడెలు పక్కదారి పట్టే అవకాశం ఉండదని, భవిష్యత్తులో వాటి సంరక్షణను పరిశీలించవచ్చని కలెక్టర్ తెలిపారు. కోడెలను తీసుకువెళ్లే రైతులు వాటి సంరక్షణ బాధ్యతను సక్రమంగా పక్కాగా చూసుకోవాలని సూచించారు.

# జగిత్యాలలో ఘనంగా సురేందర్ జన్మదిన వేడుకలు

## పాత్రికేయ రంగానికి ఓ దీపశిఖ

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** పాత్రికేయ వృత్తిలో నాలుగు దశాబ్దాల నిరంతర పోరాటం, ప్రజా హక్కుల సాధనలో అహర్నిశల కృషి చేసిన సురేందర్ సార్ జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. సమాజ సమస్యలను ధైర్యంగా ఎత్తిచూపిన ఈ సీనియర్ జర్నలిస్టు సేవలను సహచరులు, మిత్రులు, అభిమానులు ఘనంగా స్మరించారు.

## ధైర్యమే అతని ఆయుధం

నిజం కోసం కలం పట్టిన 'సురేందర్ సార్' పత్రికా రంగంలో తనదైన ముద్ర వేశారు. అతి సామాన్య స్థితి నుంచి ఎదిగి, ఎవరూ సాహసించని ప్రదేశాలకు వెళ్లి వాస్తవాలను వెలుగులోకి తేవడం ఆయన ప్రత్యేకత. నేరెళ్ల గుట్ట ఎన్‌కౌంటర్ వంటి భయంకర ఘటనలను వెలికితీసిన తీరు పాత్రికేయ ధైర్యానికి నిదర్శనం.



## ప్రజల కోసమే పట్టిన కలం

సంచలన వార్తలతో అధికార యంత్రాంగాన్ని కదిలించిన సురేందర్ సార్ కలం, ప్రజా హక్కుల సాధనలో శక్తివంతమైన ఆయుధంగా మారింది. హైదరాబాదు వరకు వెంబడి వెళ్లి ఎన్నోమందికి అవసరమైన సహాయం చేసి, అసాధ్యమనుకున్న పనులను సుసాధ్యం చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారు.

## పత్రికా రంగంలో అజేయుడు

ఎన్నో ప్రముఖ పత్రికల్లో పనిచేసి, తరువాత స్వంత పత్రిక సంపాదకత్వం వహించిన ఆయన, ప్రతి అంశాన్ని సామాన్యుల దృష్టికి చేర్చారు. సమయస్పూర్తి, ధైర్యం, నిజాయితీకి ప్రతీకగా మారిన సురేందర్ సార్ భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాత్రికేయులు ఆకాంక్షించారు.

# యురియా కొరత తీర్చని అధికారులు

- ఖమ్మం - వరంగల్ జాతీయ రహదారిపై ధర్నా
- సరిపోయే యురియా ఎప్పుడు పంపిణీ..?
- పోలీస్ పహారా మధ్య పంపిని..!
- రైతులకు అధికారులకు వాగ్వాదం
- మండి పడ్డ రైతాంగం



**నేటి సాక్షి మహబూబాబా ద్ నర్సింహులపేట.(బి. ఆర్. నాయక్) సెప్టెంబర్9 :** నర్సింహులపేటమండల కేంద్రంలో పెద్ద నాగారం స్టేజి జాతీయ రహదారిపై ధర్నా చేయడం జరిగింది. యూరియా కొరత వలన రైతులు మంగళవారం సొసైటీ వేదిక ప్రాంగణంలో పడి గాపులు కాస్తున్న రైతులు యురియా కొరత తీర్చని అధికారులు, ఉదయం 4 గంటల నుండి క్యూ లైన్ కట్టడం జరిగింది. రైతులు 500 మంది వేదిక దగ్గర వచ్చినారు కానీ 50 మందికి టోకెన్లు ఇచ్చి మిగితవాలని ఎల్లగొట్టడం జరిగింది. మా పరిస్థితి ఏందని మిగతా రైతులు అడగగా ఏవో నుండి సరైన సమాధానం రాక ఏవో సమాధానం చెప్పలేకపోయారు తీరా పంపిణీ కి సిద్ధం జరిగిన సందర్భంలో రైతులలో వాగ్వాదం జరగడం వలన పోలీసు సిబ్బంది. కూడా చొరవ చూపడం జరిగింది. అయినా కూడా గొడవలు తోపులాట వాగ్వాదం తీవ్రతరం జరిగింది. రైతులు ఇబ్బందుల కు గురయ్యారు. రైతులు విసిగి వేసరి పోయారు. రైతులు మాట్లాడుతూ చేతికొచ్చిన వరి పంట చివరి దశలో లాస్ట్ దఫా చల్లాల్సిన సమయానికి యూరియా లేకపోవడం తో రైతులు మండిపడ్డారు. భారీ గా వరుసలో నిలుచుండి విసిగి వేసారి పోయారు. వ్యవసాయ శాఖ,ఏవో గ్రామాల,ఏఈవోల,పరిధిలో పిఎసిఎస్ సెంటర్ ద్వారా పంపిణీ కార్యక్రమంలో రైతులకు అధికారులకు గొడవలు, తోపులాట,లు జరిగాయి యూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిలిపివేశారు. దీనితో రైతులు మండిపడ్డారు.యూరియా కూడా సప్లై చేయకుండా నిమ్మకు నీరెత్తిన అధికార యంత్రాంగం, ప్రస్తుతం ఉన్న యూరియాను పంపిణీ చేయలేక వ్యవసాయ శాఖ అధికారులు వెళ్లిపోవడం జరిగింది. సరిపోయే యూరియా వచ్చాక పంచడం జరుగుతుందని అన్నారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని అందరికీ యూరియా సప్లై చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ,సిబ్బంది తెలిపారు. కొంతమంది రైతులు పట్టాలు లేవు అని మాకు కూడా న్యాయం చేయనని అడుగుతున్నారు

# సూరప్పకసం తుడా ప్లాట్స్ ఈ వేలం కు విశేష స్పందన

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) :** రేణిగుంట తిరుపతి హైవే పద్మావతి నగర్ లోని సూరప్పకసం తుడా లేఅవుట్ లోని తుడా స్థలాలను ఈ వేలం ద్వారా విక్రయిస్తున్నారు. ఈనెల 4న ప్రారంభమైన ఈ వేలం 17వ తేదీతో ముగియనున్నది. 277 ప్లాట్లు అమ్మకానికి ఉంచారు. ఇప్పటివరకు 35 ప్లాట్స్ అమ్మకం జరగగా దాదాపు 13 కోట్ల రూపాయలు తుడా కు ఆదాయం లభించింది. ఈ వేలం ప్రక్రియను తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారు మంగళవారం పరిశీలించారు. ఈ వేలం వివరాలను తుడా సెక్రటరీ డాక్టర్ ఎన్వి శ్రీకాంత్ బాబు తుడా చైర్మన్ గారికి వివరించారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చదరపు గజం 14 వేల రూపాయలు నిర్ణయించడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుడా ఛైర్మెన్ కోరారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన

## కస్తూర్బా గాంధీ వసతి గృహం - బాల బాలికలకు ..




**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్) :** వర్షాకాలంలో నీరు కాలుష్యతమై సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని వాటి పట్ల అప్రమతంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు స్రవంతి, రవీందర్ అన్నారు. మంగళవారం మునగాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం, బాయ్స్ ఎస్సీ హాస్టల్లో విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ. నీరు, ఆహారం, పరిసరాలు కాలుష్యతం కావడం వల్ల విరోచనాలు, టైఫాయిడ్, కామెర్లు వస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని పరిశుభ్రమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్లాస్టిక్ డబ్బాలు కొబ్బరి చిప్పలు మురుగునీటి కాలవల్లో నీరు నిలువ ఉండకుండా పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థిని విద్యార్థులకు ఎవరికైనా జ్వరం కానీ ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే మా వైద్య సిబ్బందికి తెలియజేయాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాసరావు, సురేష్, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు వేదికల కేంద్రంగా యూరియా పంపిణీ

## ఏవో కిరణ్మయి.



**నేటి సాక్షి, గన్నేరువరం, ( బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం: మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్న గ్రామాలు మినహా మిగతా గ్రామాలకు రైతు వేదికలు కేంద్రంగా యూరియా, ఎరువుల పంపిణీ ఇకనుండి జరగనున్నట్లు మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి తెలిపారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ సొసైటీలకు మాత్రమే యూరియా ఉచిత రవాణా ఉన్నందున ఇక మీదట డిసిఎంఎస్ సెంటర్లకు యూరియా కేటాయింపు జరగదని, రైతుల సౌకర్యార్థం రైతు వేదికలలో యూరియా పంపిణీ ఏఈఓ ల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు తెలిపారు. మాదాపూర్ రైతు వేదిక లో హనుమాజిపల్లి, గోపాలపూర్, మాదాపూర్ గ్రామ రైతులు, కాసింపేట రైతు వేదికలో మైలారం, సాంబయ్య పల్లి, పారువెల్ల, కాసింపేట రైతులు మాత్రమే ఎరువులు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గన్నేరువరం లో యస్వాడ, చొక్కారావు పల్లి, చాకలి వానిపల్లి, గన్నేరువరం రైతులు ఎరువులు తీసుకోవాలి. జంగపల్లి సొసైటీలో గునుకుల కొండాపూర్, గుండ్లపల్లి, చీమలకుంటపల్లి, పీచుపల్లి, జంగపల్లి గ్రామాల రైతులు ఎరువులు తీసుకోవాలని సూచించారు. ఇక మీదట వేరే గ్రామాల రైతులు సొసైటీల వద్ద ఎరువుల కోసం వేచి చూడకుండా రైతు వేదికల్లో తీసుకోవాలని అన్నారు. రైతు వేదికల్లోకి స్టాకు రాగానే ఏఈఓ లు రైతులకు టోకెన్లు ఇచ్చి ఎరువులు పంపిణీ చేస్తారని తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 09** :నల్లబెల్లి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాలలో కాళోజి 111వ జయంతి (తెలుగు తెలంగాణ భాష దినోత్సవ) కార్యక్రమాన్ని పి ఆర్ టి యు టీఎస్ నల్లబెల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారిని అనురాధ , జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కిరెడ్డి మహేందర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉడుత రాజేందర్, బానోతు కృష్ణ కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి కాళోజీ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ అనురాధ మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై నా గొడవ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి లాగా పనిచేసిన ప్రజా కవి కాళోజి జీవితం అందరికీ ఆదర్శనీయమని ఆమె అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ ప్రాంతేతరుడు తెలంగాణ ప్రాంతానికి అన్యాయం చేస్తే ప్రాంతం దాటేదాక తరిమికొట్టాలని, తెలంగాణ ప్రాంతం వాడు అన్యాయం చేస్తే ప్రాంతంలోనే పాతిపెట్టాలని అన్న కాళోజీ మాటలను గుర్తెరిగి తెలంగాణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయురాలు అంబి వసంత,పి ఆర్ టి యు అసోసియేట్ అధ్యక్షులు శ్రీధర్ బాబు, సతీష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురం బద్రీనాదం, రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి సతీష్, జిల్లా కార్యదర్శి శనిగరం శ్రీనివాస్, మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీనియర్ ఉపాధ్యాయులు కే రామ్మూర్తి, లింగమూర్తి, రాము, ప్రశాంత్, శ్రీనివాస్, రాజు ,శ్రీదేవి, శారద, స్వరాజ్యం, సంధ్యారాణి, అనిత, మనోజ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తి తహసిల్దారుగా లగిశెట్టి భూపతి



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి తహసీల్దార్ గా లగిశెట్టి భూపతి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విటీడీఏలో విధులు నిర్వహిస్తున్న భూపతిని చందుర్తి తహసీల్దార్ గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉత్తర్వులు జారీ చేయగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ శ్రీనివాస్ వీటీడీఏకు బదిలీపై వెళ్లారు. నూతన తాసిల్దార్ కు సిబ్బంది స్వాగతం పలికారు.

# నిధులు మంజూరు చేయాలని వినతి



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరేళ్ళ బాపు ) :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనార్టీ , దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని వారి ఛాంబర్ లో కలిసి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనకబడిన ప్రజలు నివాస ప్రాంతాల అభివృద్ధి కి రోడ్లు మరియు సంఘ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాల కు,ఎస్సీ, ఎస్టీ తాండాల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ




**నేటి సాక్షి, మునగాల ( పాముల రాఘవేందర్) :** ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నట్లు ఓ సామాజిక కార్యకర్త నిరుపేద కుటుంబానికి సహాయం చేశారు. వివరాల్లోకి వెళితే మునగాల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సిబ్బంది గా జీవితం సాగిస్తున్నా అన్నపాక వెంకటరత్నం గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో అకారణంగా మృతి చెందారు. సామాజిక కార్యకర్త చింతకాయల నాగరాజు మిత్ర బృందంతో మంగళవారం మృతి చెందిన కుటుంబానికి వారి గృహంలో ఒక నెలకు సరిపడా బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శీను, వెంకటేష్, వేణు, గురువయ్య,, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయిలో తొగుట ప్రథమస్థానం



**నేడు సాక్షి తొగుట సెప్టెంబర్ 9:** జిల్లాస్థాయి ఎఫ్ ఎల్ ఎన్, టిఎల్ఎం మేళా లో తొగుట మండలం నుండి గణితం విభాగంలో మొదటి స్థానం రావడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. తొగుట నుండి టిఎల్ఎం ను తయారుచేసిన ప్రాథమిక పాఠశాల ఇందిరానగర్ ప్రధానోపాధ్యాయురాలు ఏం స్వప్న కు జిల్లా విద్యాధికారి అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ అవార్డు రావడం తొగుట మండలానికి చాలా గర్వకారణంగా ఉన్నదని ఎంఈఓ నరసయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామచంద్రారెడ్డి, సురేందర్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంకా ముందు మంచి టీఎల్ఎం తయారు చేసి మండలంలో ముందంజలో ఉంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

# తిమ్మాపూర్ లో ఉచిత వైద్య శిబిరం

- వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయకుమార్



**నేటి సాక్షి సిద్దిపేట జిల్లా సెప్టెంబర్9:** జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసానిపల్లి రాజు ఆధ్వర్యంలో ఆశ్రయం హ్యాండ్స్ ఆఫ్ హెూప్ సంస్థ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత వైద్య శిబిరాన్ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కొమ్ము విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొమ్ము విజయకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం విజృంభిస్తున్న విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎమ్మార్పీ ఎస్ సామాజిక అంశాల పైన నిరంతరం పోరాటం చేసే సంఘం అని ఎమ్మార్పీఎస్ ను అభినందించారు. ఆశ్రయం హ్యాండ్స్ ఆఫ్ హెూప్ సంస్థ 20 సంవత్సరాలుగా పేదలకు వైద్యం అందించే విషయంలో అగ్రగామిగా ఉందన్నారు. ఈ సంస్థ చేపట్టిన వైద్య శిబిరాలు చాలా సక్సెస్ ఫుల్ గా ఉన్నాయి అన్నారు. రక్త పరీక్షలు, బిపి షుగర్ పరీక్షలు, ఎక్సరే, ఈసీజీ, కంటి పరీక్షలు చేసి ఉచితంగా కండ్ల అద్దాలు మరియు మందు ఇవ్వడం పేదలకు ఎంతో మేలు చేశాయి అన్నారు. ఆశ్రయం హ్యాండ్ అఫ్ హెూప్ కో ఆర్డినేటర్ జయరాజు మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో జనరల్ పేషెంట్స్ 386 కంటి పేషెంట్స్ 216కంటి ఆద్దలు 65 డెంటల్ 42 పరీక్షలు చేసి ఉచితంగా మందులు కళ్లద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మా సంస్థ నుండి జయరాజు కో ఆర్డినేటర్ డా.. జితేంద్ర రెడ్డి జనరల్ ఫిజిషియన్ భరత్ – జనరల్ ఫిజిషియన్ డా.. రాగ చందన – జనరల్ ఫిజిషియన్ డా. లిఖిత – డెంటల్ డాక్టర్ . నవీన్ కంటి ప్రరీక్ష . కుసుమ ల్యాబ్ స్వామి ఫార్మసీ శామ్యూల్, సామ్ కంచి రవి, శివ తిమ్మాపూర్ గ్రామం సర్పంచ్ శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ అనంతసాగర్ గ్రామ అధ్యక్షుడు దండు రవీందర్ తిమ్మాపూర్ గ్రామస్తులు కొంతం లక్ష్మయ్య అక్కరాజు రాజయ్య, మెండె కనకయ్య, టి. సత్యనారాయణ పోచంపల్లి రమేష్ గుండ్రు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చేతగాని ప్రభుత్వాన్ని ఇంటికిసాగనంపుదాం!



- రైతు సమస్యల యూరియా పై గళమెత్తిన వైసీపీ శ్రేణులు
- శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా ,నందికొట్కూరు వైసిపి ఇన్చార్జ్ ధారా సుధీర్ లు

**నేటి సాక్షి :పాములపాడు సెప్టెంబర్ 09 :** అన్నదాతలకు సక్రమంగా యూరియా ఇవ్వలేని చేతగాని దద్దమ్మ కూటమి ప్రభుత్వం గద్దె దించాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి , సుధీర్ ధార,మండిపడ్డారు. మంగళవారం ఆత్మకూరులో ఎరువుల బ్లాక్ మార్కెట్ పై వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాత పోరు కార్యక్రమానికి వేలాదిమంది రైతులు, వైఎస్సార్సీపీ శ్రేణులు హాజరై విజయవంతం చేశారు.శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు వైసిపి ఇన్చార్జ్ ధారా సుధీర్ ఆధ్వర్యంలో అన్నదాతలు కదం తొక్కారు. ఆత్మకూరు లోని వైసీపీ కార్యాలయం నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు భారీ మోటారు సైకిల్ ర్యాలీగా తరలి వెళ్ళి ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో నాగజ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జ్ ధారా సుధీర్ లు మీడియాతో మాట్లాడారు .రైతులకు ఎరువులతో పాటు సరిపడ యూరియా అందించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పంటలకు గిట్టుబాటు కల్పిస్తూ నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతను నిలువునా ముంచుతున్న కూటమి ప్రభుత్వం మెడలు వంచి రైతులకు కావలసిన ఎరువులు అందిస్తామని చెప్పుకొచ్చారు. చంద్రబాబుకు రైతులంటే గిట్టదని.... ఆయన ఎప్పుడూ అధికారంలోకి వచ్చిన రైతులను మోసగించడం సహజంగా వస్తుందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పోరాటాలు కొత్త కాదని రైతులకు మేలు జరిగే వరకు పోరాడుతామని కూటమి ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. చంద్రబాబు నాయుడు ప్రజలను వంచిస్తే ఆ పాపం ఊరికే పోదని శాపనార్థాలు పెట్టారు . ఈకార్యక్రమంలో శ్రీశైలం ,నందికొట్కూరు నియోజకవర్గాల నాయకులు వైయస్ ఆర్సీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యూరియా మాఫియా ను అరికట్టండి



**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 09 :** నియోజకవర్గ పాములపాడు,కొత్తపల్లి మండలాల్లో యూరియా మాఫియా జరుగుతుందని రైతులకు అందాల్సిన యూరియాను పక్కదారి పట్టిస్తూ 270 రూపాయలు అమ్మాల్సిన బస్తా 600 రూపాయలు రైతులకు విక్రయిస్తూ ధనార్జనే ధ్యేయంగా ప్రవేటు దుకాణ దారులు మోసం చేస్తున్నారని తక్షణమే ప్రత్యేక విజిలెన్స్ అధికారులచే దర్యాప్తు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. రమేష్ బాబు ఆత్మకూరు తాలూకా కార్యదర్శి టి.ప్రతాప్ లు డిమాండ్ చేశారు.. యూరియా మాఫియ అరికట్టాలని కోరుతూ మంగళవారం ఇంచార్జి ఏ డి ఏ హేమలత కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కొరత పై రైతుల పక్షనా ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ అధికార ప్రభుత్వం మాత్రం యూరియా కొరతలేదని చెబుతుందని అయితే అధికార పార్టీ నాయకులకు యూరియా కొరత ఏ మాత్రం లేదని పేద రైతులకు యూరియా కొరత ఉందని అందుబాటులోకి రాక పోవడం తో 270రూపాయలు బస్తా 600 రూపాయలతో రైతులు కొనుగోలు చేస్తున్నారని ఇది న్యాయమా అని వారు ప్రశ్నించారు.. రైతులకు సకాలంలో యూరియా అందకుండా ఉంటే లారీలు లారీలు ఎక్కడ తరలిపోతున్నాయని యూరియా మాఫీయా అడ్డాగా మారిందని వారన్నారు. పాములపాడు మండలంలో ఒక బస్తా 600 రూపాయలు విక్రయించినట్లు పత్రికా ప్రకటన ద్వారా వచ్చిందన్నారు.. రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చిందని ఆ మాట ఎక్కడ పోయిందని వారు ప్రశ్నించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో యూరియా మాఫియా సీడ్స్ ఫర్టిలైజర్స్ యాజమాన్యాలు ధనార్జన ధ్యేయంగా అధికరేట్లకు విక్రయిస్తూ రెండు లేడ్జర్ బుక్కులతో వ్యాపారం కొనసాగిస్తున్నారని వారిపై ప్రత్యేక విజిలెన్స్ అధికారి చే దర్యాప్తు జరిపించాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారి హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మహమ్మద్ హుస్సేన్,లల్లూ, పాములపాడు మండల నాయకులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
10 సెప్టెంబర్2025


# రైతులకు అండగా.. అన్నదాత పోరు..!

- రైతుకు బాసటగా నిలిచిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ..
- చంద్రగిరి, తిరుపతి నుంచి భారీ ఎత్తున తరలి వచ్చిన నేతలు
- తిరుపతి ఆర్.డి.ఓ కు వినతి పత్రం ఇచ్చిన భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి






**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** కూటమి ప్రభుత్వం రైతులకు చేసిన మోసం, ఎరువుల కోసం అన్నదాతలు పడుతున్న బాధలు పై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు రోడ్డెక్కారు. రైతన్నలకు బాసట గా నిలిచి అన్న దాత పోరును చేపట్టారు.. తిరుపతి చంద్రగిరి నియోజక వర్గాలు నుంచి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. యూరియా కొరతతో రైతులు పడుతున్న బాధలను బహిర్గతం చేశారు.. అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ఎండగడతామని హెచ్చరించారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద మంగళ వారం చెపట్టిన అన్నదాత పోరు విజయవంతమైంది. చంద్రగిరి నియోజక వర్గం నుంచి జిల్లా పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి హాజరు అవగా తిరుపతి నుంచి భూమన అభినయ్ రెడ్డి వచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను, ఎరువుల కొరత, గిట్టు బాటు ధరలు లేక రైతన్నలు పడుతున్న బాధలను బహిర్గతం చేశారు. అన్నదాతలు తమ కష్టాలను సోషల్ మీడియా వేదికగా పంచుకుంటే కూడా వారిపై కేసులు పెడతామని బెదిరించే దుస్థితికి కూటమి సర్కారు దిగజారడం దుర్మార్గమన్నారు.అన్నదాతలకు న్యాయం జరిగేంత వరకు జగనన్న నాయకత్వంలో పోరాడుతామన్నారు. గతంలో రైతులు రబీ, ఖరీఫ్ సీజన్లలో వ్యవసాయ పనులు ప్రారంభించక ముందే పెట్టుబడి సాయం కింద అప్పటి ముఖ్య మంత్రి జగనన్న ప్రతి రైతు బ్యాంకు ఖాతాకు రూ.7,500 జమ చేసేవారని గుర్తు చేశారు. మాయ మాటలు చెప్పి కూటమిగా అందలం ఎక్కిన మూడు పార్టీలు రైతన్నలను నిలువునా ముంచేశాయని విమర్శించారు. పెట్టుబడి సాయం మాట దేవుడెరుగు అవసరమైన ఎరువులు కూడా సరఫరా చేయలేక ఇబ్బందులు కలిగిస్తోందని విమర్శించారు. కేంద్రం నుంచి వచ్చే యూరియాను రైతులకు కాకుండా బ్లాక్ మార్కెట్ కు తరలించి జేబులు నింపుకునే దుర్మార్గపు ప్రభుత్వానికి పోయేకాలం వచ్చిందని దుయ్యబట్టారు. యూరియా కోసం ఎదురుచూసే రైతులకు అర చేతిలో వైకుంఠాన్ని చూపుతోందని ఆరోపించారు.

### వరి వంగడాలు చేతబట్టుకుని...

రైతులు పడే బాధలు, పంట సాగులో తలెత్తే సమస్యలపై చేపట్టిన అన్నదాత పోరుకు భూమన అభినయ్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు వరి వంగ డాలను చేత పట్టుకుని ఆర్డీఓ కార్యాలయం వద్దకు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పార్టీ నేతలు, కార్యకర్తలు సైతం రైతు సంక్షేమం కోసం పోరుబాటలో పాలు పంచుకున్నారు. తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, తిరుపతి జిల్లా రైతు విభాగం అధ్యక్షులు మల్లం చంద్రమౌళి రెడ్డి, తిరుపతి నగర పార్టీ అధ్యక్షులు మల్లం రవి చంద్రా రెడ్డి, చంద్రగిరి నియోజక వర్గం రైతు విభాగం అధ్యక్షులు భాస్కర్ నాయుడులు రైతు సమస్యలపై తమదైన శైలిలో వినూత్నంగా నిరసన తెలిపారు. చంద్రగిరి మండలం పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి రైతులు సాగు కోసం ఉపయోగించే మడకకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రంగు ను అలంకరించి బహుమతిగా అందించారు.

### వందలాదిగా పార్టీ శ్రేణులు హాజరు..

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు చంద్రగిరి, తిరుపతి నియోజక వర్గాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు వందలాదిగా తరలి వచ్చారు. రైతు కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ చేసిన పోరాటానికి గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యకర్తలు, రైతులు తరలి రావడంతో ఆర్డీఓ కార్యాలయం కిటకిటలాడింది.

# పవన్ కళ్యాణ్ పర్యటనకు భద్రత ఏర్పాటు పూర్తి



- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ,ఎస్పీ, ఎమ్మెల్యే

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణా భివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ అటవీశాఖ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి కె. పవన్ కళ్యాణ్ ఈ నెల 11న బాపట్ల జిల్లా అడివిపాలెం పంచాయతీ పరిధిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో జిల్లా ఎస్పీ తుషార్ డూడి మంగళవారం పరిశీలించారు.హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాన్ని, సూర్యలంక నుండి నగరవనానికి వచ్చే మార్గమధ్యంలో తాటి మొక్క నాటనున్న ప్రదేశాన్ని, నగరవనంలో అమరవీరులకు నివాళులు అర్పించనున్న స్థూప ఏర్పాటును, అమరవీరుల కుటుంబాలతో సమావేశం జరగనున్న ప్రదేశాలను జిల్లా ఎస్పీ పరిశీలించాడు. అదేవిధంగా, సూర్యలంక నుండి నగరవనానికి వచ్చే మార్గంలో ట్రాఫిక్, భద్రతాపరమైన అంశాలపై సమగ్రంగా సమీక్షించి, తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్ బాపట్ల జిల్లాలో తొలిసారి పర్యటించనున్న నేపథ్యంలో, పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. జాతీయ అటవీ శాఖ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 11న బాపట్ల జిల్లా అడివిపాలెం పంచాయతీ పరిధిలో ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్నట్లు పేర్కొన్నారు. పర్యటనకు సంబంధించి ప్రదేశాలను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. ఉప ముఖ్యమంత్రి ప్రజల్లో ప్రజాదరణ కలిగిన నాయకుడిగా ఉండటంతో భద్రతా దృష్ట్యా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డిఆర్ఓ గంగాధర్ గౌడ్, జిల్లా అటవీ శాఖ అధికారి వినోద్, రెవెన్యూ, పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

- చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ .



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి అద్వర్యం లో ఏర్పాటు చేసిన స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి," పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్తానిక సమస్తలు సుదీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి,ఆర్ డి ఓ వాసు చంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

### కమిషనర్ జాకీర్ అహ్మద్.



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయం లో స్వతంత్ర ఉద్యమకారుడు తెలంగాణ ఉద్యమకారుడు శ్రీ కాళోజీ నారాయణ రావు 111 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సందర్భంగా కమీషనర్ జాకీర్ అహ్మద్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాళోజీ నారాయణ రావు తెలంగాణ ఏర్పాటు వాదానికి తన జీవితాన్ని అంకితం చేశారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ విఠల్,అధికారులు, కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు శానిటేషన్ సిబ్బంది మున్సిపల్ కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# కాలంబు రాగానే కాటేసి తీరాలి అని నినదించిన గొప్ప కవి కాళోజి



**నేటి సాక్షి మిర్యాలగూడ రూరల్ సెప్టెంబర్ 9 :**కాలంబు రాగానే కాటేసి తీరాలి అంటూ నిజాం నిరంకుశత్వంపై తన కలాన్ని గళాన్ని ఎక్కిపెట్టిన ధీరుడు భాషా పండితుడు కాలోజి నారాయణ అని ఆంగ్ల అధ్యాపకులు రాజరత్నం అన్నారు. మంగళవారం కాళోజి 111వ జయంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ మండలం అవంతిపురం గిరిజన గురుకుల బాలుర కళాశాలలో ప్రిన్సిపాల్ జాను నాయక్ అధ్యక్షతన ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో అజయ్ కుమార్ సక్రు కళ్యాణ్ రామచంద్రరావు అంజయ్య పుష్ప శ్రీలత సరిత తదితరులు పాల్గొన్నారు

# అందెలకు వినాయకుని లడ్డు ప్రసాదాన్ని అందజేసిన విజేందర్



**నేటి సాక్షి రంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 09 :**మహేశ్వరం నియోజకవర్గం బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ క్లస్టర్ టు ఉపాధ్యక్షుడు విజేందర్ (బిట్టు) వారి కాలనీలోని వినాయకుని వేలంపాటలో 1,15,000 వేల రూపాయలకు లడ్డూను సొంతం చేసుకోవడం జరిగింది వేలంపాటలో దక్కించుకున్న వినాయకుని లడ్డూ ప్రసాదాన్ని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అందెల శ్రీరాములు యాదవ్ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేషన్ కస్టర్డ్ 2 అధ్యక్షుడు రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకట రెడ్డి కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, గిరి, సతీష్ నంద కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది

# జూనియర్ అసిస్టెంట్ ను పరామర్శించిన రాణా ప్రతాప్ రెడ్డి

**నేటి సాక్షి, నల్లబెల్లి సెప్టెంబర్ 09:**నల్లబెల్లి తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తు ఆత్మహత్యా యత్నానికి పాల్పడి నర్సంపేట పావని నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా వాంకుడోతు కల్పన ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ను అడిగి తెలుసుకొని,వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కల్పన ఆత్మహత్యా యత్నానికి పాల్పడడానికి కారణం అయిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులను చట్టపరంగా శిక్షించాలి, ఇలాంటి సంఘటన మరి ఏ ఉద్యోగికి కూడా జరగకుండా వెంటనే చర్యలు తీసుకొని వారికి శిక్ష పడేలా చూడాలని అన్నారు.కల్పనకు న్యాయం జరగకపోతే భారతీయ జనతా పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్ రెడ్డి,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్,మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉ పాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి,మండల నాయకులు వల్లే పర్వాతలు,ములుక రాజేష్,ఓరుగంటి రాజు,నాగపూరి సాగర్,తిమ్మారం శివ,కంచె రవి,రాపర్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు.